అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :79 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 12 - నవంబర్- 2025

## జూబ్లీహిల్స్ ఓటర్లకు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజ్ఞప్తి




- దయచేసి ఓటర్లంతా బయటకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి
- కాంగ్రెస్ వారికి భయపడవద్దని, ధైర్యంగా వచ్చి ఓటేయాలని సూచించిన సునీత
- నవ్వినా, ఏడ్చినా విమర్శలు చేస్తున్నారని ఆవేదన

## తుఫాను బాధితులకు తక్షణ సాయంగా
# రూ.12.99 కోట్లు విడుదల

- మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి.
- వరదల కారణంగా ఆస్తినష్టం వాటిల్లింది.
- వరదల్లో నష్టపోయిన కుటుంబాల కోసం ప్రభుత్వం తక్షణ సాయం కింద నిధులను విడుదల చేసింది.




హైదరాబాద్, నవంబర్ 11: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఈరోజు (మంగళవారం) ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రాబందు' సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న 'రాబందు'
- సమాజంలోని ఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రం
- ప్రధాన పాత్రలను పోషించిన ప్రీతి నిగమ్, రామ్




హైదరాబాద్: ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విడుదల చేశారు. పులిజాల ఫిల్మ్స్ పతాకంపై పులిజాల సురేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు సముద్ర ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా,

## బిహార్‌లో ముగిసిన రెండో విడత పోలింగ్

ప్రశాంతంగా ముగిసిన బిహార్ రెండో విడత పోలింగ్



చెదురుమదురు ఘటనలు మినహా బిహార్‌లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ సాగింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ అధికారికంగా ముగిసినా, లైన్?లో ఉన్నవారికి అధికారులు ఓటువేసే అవకాశాన్ని కల్పించారు.

## విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది: డొనాల్డ్ ట్రంప్

- అమెరికాలో చదువుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవన్న ట్రంప్
- ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందన్న ట్రంప్
- విదేశీ విద్యార్థులను సగానికి తగ్గిస్తే వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన




ఢిల్లి : విదేశీ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి రావడం తమ దేశంలోని వ్యాపారాలకు మేలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇతర దేశాల విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఇది దేశంలోని ఉన్నత విద్యా వ్యవస్థకు ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించాలనే ఆలోచనను ఆయన వ్యతిరేకించారు. అలా చేస్తే అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని, అది జరగకుండా చూస్తానని ఆయన అన్నారు. ఇతర దేశాల విద్యార్థులు రావడం మంచి పరిణామమని ఆయన అభివర్ణించారు.

## ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏకి అప్పగించిన కేంద్ర హోంశాఖ

- ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ
- ఈ ఘటనలో 13కి చేరిన మృతుల సంఖ్య, 25 మందికి గాయాలు
- పేలుళ్లకు పుల్వామాతో సంబంధాలున్నట్లు అనుమానాలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష
- సూత్రధారులను వదిలిపెట్టబోమని స్పష్టం చేసిన ప్రధాని మోదీ
- రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్, భద్రత కట్టుదిట్టం



ఢిల్లి : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారికంగా స్వీకరించింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కి పెరిగింది. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పేలుడు ఘటన సూత్రధారులను వదిలిపెట్టబోమని, దర్యాప్తు సంస్థలు ఈ కేసు మూలాల్లోకి వెళ్లి నిందితులను పట్టుకుంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హ్యుందాయ్ ఐ20 కారులో శక్తిమంతమైన పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. అమోనియం నైట్రేట్, ఫ్యూయల్ ఆయిల్, డిటోనేటర్లను ఉపయోగించినట్లు మిగతా..2లో

## నాయుడుపేటలో దేశంలోనే అతి పెద్ద పీసీబీ తయారీ యూనిట్ వస్తోంది

- ఏపీకి మరో భారీ పెట్టుబడి
- నాయుడుపేటలో సిర్మా ఎస్‌జీఎస్ ప్లాంట్
- రూ.1,595 కోట్ల పెట్టుబడితో పీసీబీ తయారీ యూనిట్
- సుమారు 2,170 మంది యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి
- తమ ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే సాధ్యమైందన్న లోకేశ్
- ఏపీ వేగాన్ని చూసే ఇక్కడికి వచ్చామన్న కంపెనీ ఎండీ జేఎస్ గుజ్రాల్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివస్తోంది. దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ) తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ ముందుకొచ్చింది. మిగతా..2లో

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

- ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని గుర్తింపు
- గ్యాస్ సిలిండర్ పేలుడా, ఆత్మాహుతి దాడా అనే కోణంలో దర్యాప్తు
- దక్షిణ వజీరిస్థాన్‌లో కేడెట్ కాలేజ్‌పై టీటీపీ దాడి విఫలం
- ఈ దాడితో తమకు సంబంధం లేదని ప్రకటించిన టీటీపీ



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మిగతా..2లో

## కర్నూలుకు అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్..
# భారీగా ఉద్యోగాలు




- ప్రపంచంలో రెండవ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్ కర్నూల్ జిల్లా...
- మెక్సికో తర్వాత రెండో ప్లాంట్ జిల్లాకు వచ్చిందని మంత్రి టీజీ భరత్ అన్నారు.
- దాదాపు మూడు వేల కోట్లతో కర్నూలులో రిలయన్స్ పెట్టుబడులు పెడుతోందని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..
# స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవబోతుందన్న టీపీసీసీ చీఫ్
- ఎగ్జిట్ పోల్స్ ఇదే విషయం చెప్తాయన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రజలంతా నవీన్ వైపు నిలిచారని వ్యాఖ్య



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్, ఎగ్జిట్ పోల్ ఫలితాలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా నవీన్ యాదవ్ వైపు నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ముందుండి నడిపించారని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నవీన్ యాదవ్ తప్పకుండా గెలుస్తారని, ఆయన విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ టీపీసీసీ చీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో తాము సఫలీకృతం చెందామని ఆయన అన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది

- ★ తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.
- ★ తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని తెలిపారు.
- ★ తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు.



అమరావతి, నవంబరు11: సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## సీఎంను కలిసిన కేంద్ర బృందం..

దాదాపు 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది. 4794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు స్పష్టం చేసింది. అలాగే 2,318 ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుఫాను కారణంగా పంటలు, రహదారులు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించింది. తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షల మందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని వెల్లడించింది. 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి ప్రభుత్వం తెలియజేసింది.

## కర్నూలుకు అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్.. భారీగా ఉద్యోగాలు

కర్నూలు, నవంబర్ 11: కర్నూలు జిల్లా బ్రాహ్మణపల్లిలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లిలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో రెండవ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్ కర్నూల్ జిల్లాకు తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమైందని తెలిపారు. మెక్సికో తర్వాత రెండో ప్లాంట్ కర్నూలుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద రెండో ప్రాజెక్ట్ కర్నూలులో నెలకొల్పుతున్నారని తెలిపారు. మూడు వేల కోట్లతో రిలయన్స్ కర్నూలులో పెట్టుబడులు పెడుతోందని... దాదాపు ఐదు వేల మందికి ఉపాధి లభించనుందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ రావడం వల్ల స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎయిర్ పోర్ట్‌లో శిక్షణా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సిగాచి కెమికల్స్ ఓర్వకల్లుకు కెమికల్ ప్లాంట్ వచ్చిందని తెలిపారు. ప్రతి జిల్లాల్లో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ తెలిపారన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు రూ.23 కోట్లతో మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. సీబీఎన్ బ్రాండ్‌తోనే పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కొనసాగితే ఏపీ అభివృద్ధిలో దూసుకెళ్తుందని.. అలాంటి లీడర్ నాయకత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది

సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే ఎక్కువ అని అభివర్ణించారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఉద్ఘాటించారు. తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని నొక్కిచెప్పారు. సనాతన భావాలు, ఆచారాలు ఎగతాళి చేస్తే తనకు ఎంతో ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. లౌకికతత్వం రెండు వైపులా ఉండాలని సూచించారు. హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సనాతన ధర్మం అత్యంత పురాతనమైనదని ఉద్ఘాటించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో సనాతన ధర్మం ఒకటని అభివర్ణించారు. హిందువుల కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## తుఫాను బాధితులకు తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు విడుదల

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. కాగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

## విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది: డొనాల్డ్ ట్రంప్

తాను ప్రపంచంతో కలిసి ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ అన్నారు. అమెరికాకు వచ్చేవారి సంఖ్యను సగానికి తగ్గిస్తే కొందరికి సంతోషం కలగవచ్చు కానీ కళాశాలలకు మాత్రం వ్యాపారం తగ్గిపోతుందని ఆయన అన్నారు. దేశీయ విద్యార్థుల కంటే విదేశీ విద్యార్థులే అధికంగా ఫీజులు చెల్లిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఇదిలా ఉండగా, అమెరికాకు వచ్చే విద్యార్థులకు సోషల్ మీడియా వెట్టింగ్ (సోషల్ మీడియా ఖాతాల పరిశీలన)ను తప్పనిసరి చేస్తూ అమెరికా ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## జూబ్లీహిల్స్ ఓటర్లకు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజ్ఞప్తి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజ్ఞప్తి చేశారు. "ఎన్నికలు ముగియడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది. దయచేసి ఓటర్లంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మధ్యాహ్నం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలెవరూ కాంగ్రెస్ పార్టీకి భయపడవద్దని, ధైర్యంగా బయటకు వచ్చి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటువంటి రౌడీయిజాన్ని గతంలో ఏ ఎన్నికల్లోనూ చూడలేదని ఆమె అన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు వేస్తేనే ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్లు అవుతుందని ఆమె పేర్కొన్నారు. తన భర్త గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశారని, కానీ ఇలాంటి దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్‌కు కూడా ఆమె విజ్ఞప్తి చేశారు. పోలింగ్ బూత్‌ల వద్ద అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను పరిశీలించాలని కోరారు. పలు ఓటింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏం పని చేసినా విమర్శలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మనిషిగా బాధ కలిగినప్పుడు బాధను వ్యక్తం చేస్తే, సంతోషంగా ఉన్నప్పుడు నవ్వితే విమర్శిస్తున్నారని ఆమె అన్నారు. ఉదయం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నా చర్యలను అందరూ గమనిస్తున్నారని ఆమె తెలిపారు.

## రాబందు' సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నటి ప్రీతి నిగమ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకలో సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేంద్ర, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు జయశేఖర్ కల్లు మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా భారీ యాక్షన్ నేపథ్యంలో 'రాబందు' చిత్రాన్ని నిర్మించాం. మా సినిమా ట్రైలర్‌ను మంత్రి కోమటిరెడ్డి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత సురేశ్ గారు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. సినిమా అద్భుతంగా వచ్చింది. నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. త్వరలో విడుదల కానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాను" అని తెలిపారు. అనంతరం దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. "దర్శకుడు జయశేఖర్ నాకు మంచి స్నేహితుడు. ఇది ఆయనకు నాలుగో సినిమా. 'యానిమల్' సినిమా లాగే 'రాబందు' అనే టైటిల్ చాలా మాస్‌గా, వైలెంట్‌గా ఉంది. టైటిల్‌కు తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం నటీనటులతో పాటు నిర్మాత, దర్శకుడికి మంచి విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఆయన వ్యాఖ్యలతో సినిమాపై ఆసక్తి పెరిగింది.

# పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

మొదటి పేజి తరువాయి

మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. "నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో



కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పెషావర్ తరహా దాడికి కుట్ర భగ్నం

ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది. ఆనాటి దాడిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొంతకాలంగా పాకిస్థాన్ టీటీపీ ఉగ్రవాదుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత పాక్‌లో టీటీపీ కార్యకలాపాలు పెరిగాయి. టీటీపీ నాయకులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తుండటంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

# ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏకి అప్పగించిన కేంద్ర హోంశాఖ

మొదటి పేజి తరువాయి

ఫోరెన్సిక్ ప్రాథమిక నివేదికలో వెల్లడైంది. ఈ కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్ఐఏకి అప్పగించదింది. ఈ కేసును చేతిలోకి తీసుకున్న వెంటనే ఎన్ఐఏ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా తనిఖీలు ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడ పడుతూ, సాక్ష్యాధారాలను సేకరించే పనిలో నిమగ్నమైంది.

### అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్ష

ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం తన నివాసంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా, ఎన్ఐఏ డీజీ సదానంద్ వసంత్ దాతే పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్‌గా హాజరయ్యారు. అన్ని కోణాల్లోనూ లోతైన దర్యాప్తు



జరుగుతుందని అమిత్ షా తెలిపారు.

### పుల్వామాతో సంబంధాలు

పేలుడుకు ఉపయోగించిన కారుకు జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాతో సంబంధాలున్నట్లు ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. పుల్వామాకు చెందిన ఓ వ్యక్తి ఈ కారును కొనుగోలు చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. అనుమానితుడు ఒక్కడే కారులో ఎర్రకోట పార్కింగ్ ప్రాంతంలోకి వచ్చి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీలో నమోదైంది. టోల్ ప్లాజాలతో సహా 100కు పైగా సీసీటీవీ క్లిప్పింగులను పరిశీలిస్తూ దర్యాగంజ్ వైపు కారు ప్రయాణించిన మార్గాన్ని పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తి పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ అయి ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం , పేలుడు పదార్థాల చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పహార్‌గంజ్, దర్యాగంజ్ ప్రాంతాల్లోని హోటళ్లలో రాత్రంతా దాడులు నిర్వహించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినళ్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# బిహార్‌లో ముగిసిన రెండో విడత పోలింగ్

మొదటి పేజి తరువాయి

122 నియోజకవర్గాల్లో 12 మంది మంత్రులు సహా 1302 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకున్నారు. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. 4 లక్షలకు పైగా భద్రతా బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా బిహార్ వెంట ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల మూసివేత వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. బిహార్‌లో 243స్థానాలు ఉండగా ఈనెల 6వ తేదీన 121స్థానాలకు తొలివిడతలో పోలింగ్ జరిగింది. బిహార్ ఎన్నికల చరిత్రలోనే అత్యధికంగా 65.08శాతం ఓటింగ్ నమోదైంది. మంగళవారం ఇవాళ జరిగిన పోలింగ్‌లో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు ఓటువేశారు. పశ్చిమ చంపారన్ నర్కటియాగంజ్ లో కేంద్రమంత్రి సతీశ్ చంద్ర దూబే ఓటు వేశారు. బిహార్ మంత్రి నితిశ్ మిశ్రా, బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్ జైస్వాల్, జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరారియా జిల్లాలోని ఓ పోలింగ్ బూత్ దగ్గర బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓటర్లపై దాడి చేసేందుకు బీజేపీ యత్నించిందని కాంగ్రెస్ ఆరోపించింది. బీహార్ ఎన్నికల రెండో దశ జరుగుతున్న సమయంలో ఆర్జేడీ సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందని బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. అలాంటి చర్యలు ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీస్తాయని ప్రధాన ఎన్నికల అధికారికి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో బీజేపీ పేర్కొంది. బీజేపీ, ఎల్?జేపీ కార్యకర్తలు కలిసి జేడీయూకు ఓటువేసేందుకు వెళుతున్నవారిని అడ్డుకున్నారని ఆర్జేడీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేసింది. ఆ పోస్టును తప్పుబట్టిన బీజేపీ ఎన్డీఏలో విభజన సృష్టించి ఓటర్లను



ప్రలోభపెట్టాలని ఆర్జేడీ యత్నిస్తోందని మండిపడింది.

# నాయుడుపేటలో దేశంలోనే అతి పెద్ద పీసీబీ తయారీ యూనిట్ వస్తోంది

మొదటి పేజి తరువాయి

తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో రూ.1,595 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 2,170 మంది యువతకు ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ పెట్టుబడి కేవలం ఒక పరిశ్రమ ఏర్పాటు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు వేగంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసి, తక్షణమే అందించే పరిష్కారాలను



అందిస్తున్నామని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంటే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ఏపీని ప్రత్యేకంగా నిలుపుతోందని మంత్రి అన్నారు. ఈ విషయాన్ని సిర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జేఎస్ గుజ్రాల్ మాటలు బలపరుస్తున్నాయని చెప్పారు. "మాకు వేగం అవసరం, అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని గుజ్రాల్ అన్నట్లు లోకేశ్ ఉటంకించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత, ఓడరేవులకు సమీపంలో ఉండటం వంటి అనుకూలతల వల్ల అత్యాధునిక తయారీ రంగ సంస్థలకు ఏపీ మొదటి ఎంపికగా మారిందని అభిప్రాయపడ్డారు. భారత్ ఏటా సుమారు 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని, ఈ కొత్త ప్లాంట్ ఏర్పాటుతో ఆ దిగుమతుల భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుందని, ఇది రాష్ట్రానికి, ప్రజలకు గర్వకారణమైన మైలురాయి అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# గులాబీ గెలుపు.. తెలంగాణకు మలుపు

ఈ రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వం కాదు, ఓ సర్కస్ కంపెనీ' %-% ఇది మేం అంటున్న మాట కాదు, యావత్ తెలంగాణ ప్రజలు తమ మనస్సుల్లో గూడుకట్టుకున్న బాధను దిగమింగుకొని అంటున్న మాటలు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పాలకులు ఎవరినీ వదలలేదు. రైతుల పరిస్థితి చూస్తే.. ఎరువులుండవు, విత్తనాలుండవు, రైతుబంధు రాదు, రైతు బీమా దక్కదు. కాంగ్రెస్ నాయకుల

మాయమాటలు నమ్మి ఓటేసిన పాపానికి ఇంకో మూడేండ్లు ఈ బాధ అనుభవించక తప్పదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. మహిళల పరిస్థితి చూస్తే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2500 రూపాయలిస్తమని, ఆడపిల్లలకు స్కూటీలిస్తమని ఓట్లేయించుకొని గద్దెనెక్కి, ఇప్పుడు అన్నీ ఎగ్గొట్టిండ్రు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తమని పత్తా లేకుండా పారిపోయిండ్రు. చివరికి బతుకమ్మ చీరెలను కూడా బంద్ చేసి తన చేతగానితనాన్ని నిరూపించుకున్నరు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వరు. స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు ఇవ్వకుండా పస్తులుంచుతున్నరు. గురుకులాలను నిర్వీర్యం చేసిన్రు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలను ఎగ్గొట్టిన్రు. ఆఖరికి అవ్వాతాతలకు పింఛన్లు పెంచకుండా నట్టేట ముంచిండ్రు రేవంత్. సంక్షేమ పాలనను సాగిస్తూ బీఆర్ఎస్ సర్కార్ అప్రతిహతంగా ముందుకుసాగింది. గంగా జమునా తహజీబ్‌లాగా మత సామరస్యాన్ని కేసీఆర్ కాపాడిండ్రు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, బతుకమ్మ చీరెలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్టులు.. ఇట్లా ఒకటేమిటి అన్నీ చేసిండ్రు. తెలంగాణ ఏర్పాటుకు ముందు మైనారిటీ గురుకులాలు పన్నెండే ఉండేవి. వాటిలో 5 వేల మంది మాత్రమే చదువుకునేవారు. కానీ,కేసీఆర్ వాటి సంఖ్యను 192కి పెంచిండ్రు. ఇవ్వాళ ఆ స్కూళ్లలో సుమారు లక్ష మంది చదువుకుంటున్నరు. బీఆర్ఎస్ ప్రభు త్వం మైనారిటీలకు రూ.10 వేల కోట్లు ఖర్చుపెడితే%ూ% ఇవాళ కాంగ్రెస్ ఏం చేసింది? రెం డేండ్ల నుంచి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను ఎగ్గొట్టింది. రంజాన్ తోఫాను రద్దు చేసింది. క్యాబినెట్‌లో రెండేండ్లుగా ముస్లిం మంత్రి లేరు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎట్లున్న జూబ్లీహిల్స్, ఎట్ల అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలి. ఆ నియోజకవర్గ పరిసరాల్లో బీఆర్ఎస్ హయాంలో స్థాపించిన ఐటీ కంపెనీలతో ఇవాళ లండన్, న్యూయార్క్, పారిస్ తదితర విదేశీ నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ఆదాయం అనూహ్యంగా పెరిగింది. ఈ ప్రజా వ్యతిరేక



కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించడం వల్లే%ూ% ఢిల్లీలో తిరిగే కాంగ్రెస్ మంత్రులు నేడు గల్లీల్లో పరుగులు పెడుతున్నారు. "నాకు మోసం చేసుడు అలవాటే %-% ఈ ప్రజలకు మోసపోవుడు అలవాటే" అని నిస్సిగ్గుగా బహిరంగంగా మీడియా ముందు తన ఫిలాసఫీని వెకిలిగా వెల్లడించిన ఈ దుర్మార్గ పాలకుల మెడలు వంచాలంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలి. సంపద పెంచి, ప్రజలకు పంచాం.. ఇదీ బీఆర్ఎస్ మార్క్ పాలన. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గొప్పగా సచివాలయాన్ని కట్టినం. కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించినం. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రప్పించినం, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టినం. ఇదంతా వట్టిగనే అయిం దా? బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రాత్రింబవళ్లూ సేవ చేస్తేనే జరిగింది. కానీ, ఈ ముఖ్యమంత్రి ఏం చేసిండ్రు? పచ్చగ నడిచే సంసారాన్ని బజార్ల పెట్టిండ్రు. దివాళా రాష్ట్రమని ప్రచారం చేసిండ్రు. రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలింది. దాని మీద ఆధారపడిన 18 అనుబంధ రంగాలు కూడా పూర్తిగా దెబ్బతిన్నయి. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆయన అనుచరగణం దగ్గర తప్ప ప్రజలెవరి చేతిలో పైసలుంటలేవు. సంపద సృష్టించడం, ప్రజలకు పంచడం తెలియని ఈ ముఖ్యమంత్రికి చార్జీలు పెంచడం, పేద ప్రజల ముక్కుపిండి వసూలు చేయడం ఒక్కటే తెలుసు. ఇవాళ బస్సు చార్జీ లు పెంచిండ్రు. కరంటు చార్జీలు పెంచిండ్రు. నల్లా బిల్లులు పెంచిండ్రు. పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచిండ్రు. ఈ పన్నుల బాదుడు ఆగాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలె. అందుకోసం జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయ ప్రస్థానం ఆరంభం కావాలి. ఇప్పటికే అన్ని సర్వేలు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేస్తున్నాయి. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అన్నిరకాల కుట్రలకు తెరలేపింది. బీఆర్ఎస్ నేతల ఇండ్లపై దాడులకు దిగింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొనకుండా కట్టడి చేసేందుకు పోలీసులు, అధికారులను ఉసిగొల్పింది. ఎన్నికల కోడ్ అమలులో లేని ప్రాంతాల్లో కూడా అనుమతి లేకుండా రైడింగ్ చేయించి, పోలీసులతో భయానక వాతావరణంసృష్టించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న ఈ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విచ్చలవిడిగా మద్యం పంచారు. ఇంతకాలం అక్రమంగా సంపాదించిన ప్రజల సొమ్మును ఓటుకు రూ.5 వేల పైనే పంచుతున్నరు. మహిళలకు చీరెలు, మహిళా సంఘాలకు డబ్బు సంచులు, ఇంటింటికీ మద్యం బాటిళ్లు ఇస్తున్నారు. ఎన్నికల నిబంధనలను బేఖాతరు చేస్తున్నా, అటు ఎన్నికల సంఘం అధికారులు గాని, ఇటు పోలీసులు గాని చేసిందేమీ లేదు. ఈ ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించడం వల్లే%ూ% ఢిల్లీలో తిరిగే కాంగ్రెస్ మంత్రులు నేడు గల్లీల్లో పరుగులు పెడుతున్నారు. "నాకు మోసం చేసుడు అలవాటే %-% ఈ ప్రజలకు మోసపోవుడు అలవాటే" అని నిస్సిగ్గుగా బహిరంగంగా మీడియా ముందు తన ఫిలాసఫీని వెకిలిగా వెల్లడించిన ఈ దుర్మార్గ పాలకుల మెడలు వంచాలంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలి. ప్రజలు ఎన్నటికీ మోసపోరని నిరూపించాలి. యావత్ తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజానీకమంతా%ూ% జూబ్లీహిల్స్‌లోని నాలుగు లక్షల మంది ఓటర్ల వైపు చూస్తున్నరు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు.. మన తలరాతల మార్పు కావాలి. తెలంగాణ ప్రజల కన్నీటికి జూబ్లీహిల్స్‌లో జవాబు దొరకాలి.

# 111 జీవోకు తూట్లు

నిబధనలకు విరుద్దంగా భారీ క్లబ్ హౌస్ నిర్మాణం

ఏదేచ్ఛగా నిర్మాణాలు నిద్రావస్థలో అధికారులు





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్రిబుల్ వన్ జీవోకు విరుదంగా భారీ క్లబ్ హౌస్ నిర్మాణం ఏధేచ్ఛగా సాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ 10 ఫీట్ల పిల్ల బాటను 35 ఫీట్ల సిసి రోడ్డు దర్జాగా వేసుకున్నాడు ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతున్నారు. శంషాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రసన్నం చేసుకుని దర్జాగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు తమ ఖజానాను నింపుకుంటూ, ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి కొడుతున్నారు. సామాన్యులకు అన్ని నిబంధనలు ఉన్నాయా లేవా అని ఆరాతీసి ముచ్చే మటలు పట్టించే అధికారులు పెద్ద మొత్తంలో నిర్మాణాలు నిర్మాణం జరుగుతున్నా అటు వైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు, అక్కడి ప్రజలు. ప్రభుత్వ నిబంధనలు వీళ్లకు వర్తించావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లంచాల మోజులో పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తు న్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## లారీలు రాక ధాన్యం నిల్వ - రైతుల్లో ఆందోళన



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలకేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాలు కేంద్రాల వద్దే పేరుకుపోతున్నాయి. తూకం వేసి వారం గడిచినా లారీలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో, కేంద్రాల్లో బస్తాలు పేరుకుపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే లారీలు సమకూర్చి ధాన్యం బస్తాలను గోదాములకు తరలించాలనీ రైతులు విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం ఇదే ఇబ్బంది ఎదురవుతోందని, ప్రభుత్వ యంత్రాంగం సమయానికి స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయికి ఎంపికైన ఎలకుర్తి జెడ్పీ స్కూల్ విద్యార్థులు

అభినందించిన ఎలకుర్తి జెడ్పీ హెచ్ఎం అమరెందర్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట :** జాతీయ స్థాయి ప్రాబబుల్స్ లో ఎలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం సాయినిహాల్, జి రాధిక లు ఎంపికయ్యారు. 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ అండర్ 17 బాలుర-బాలికల రాష్ట్రస్థాయి క్రీడల పోటీలు ఈ నెల 9 10 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా తరఫున టేక్మాల్ మండలం ఎలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బాలుర విభాగంలో ఎం సాయి నిహాల్, బాలికల విభాగంలో జి రాధిక లు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని, జాతీయస్థాయి జట్టు ప్రోబబుల్స్ కి ఎంపికైన ఎలకుర్తి జెడ్పి పాఠశాల అణిముత్యాలు ఎం సాయినిహాల్, జి రాధిక లను పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అమరెందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు బి శ్రీవిద్య, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల ప్రాంతమైన ఏలకుర్తి పాఠశాల నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న సాయి నిహాల్ రాధిక లాంటి విద్యార్థుల వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరెందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందంను పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రశంసల వర్షం కురిపిస్తూ అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి భారీ జరిమానా

ఆరుగురికి జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి భారీగా జరిమానా విధింపుతో పాటు ఆరుగురికి జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు. నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ ఆలీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 34 మందికి ట్రాఫిక్ సిఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ఎదుట హాజరుపర్చగా 28 మందికి 2,69,000/- జరిమానా విధించారు. మిగితా ఆరుగురు వ్యక్తులు నగరానికి చెందిన షేక్ మునీరుద్దీన్, బుయ్యవాడి సందీప్ లకు మూడు రోజుల జైలు శిక్ష విధించగా, బిల్లి కాడి శివ, అతుల్ గోపీచంద్ లకు నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. షేక్ హర్షద్ తండ్రి, శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తులకు ఏడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని సిఐ తెలిపారు.

# 13న బీసీల ధర్మ పోరాట దీక్ష

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి ఈ 13 న "బిసిల ధర్మ పోరాట దీక్ష చేపట్టానున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అందులో భాగంగా ఈనెల 13న గురువారం రాష్ట్ర వ్యాప్తంగా "బిసిల ధర్మ పోరాట దీక్ష" చేపట్టాలని రాష్ట్ర బిసి జేఏసి కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారన్నారు. 13న అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో ధర్మ పోరాట దీక్షలలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని నిజామాబాద్ జిల్లా రాజకీయ నాయకులకు, బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు.రాష్ట్ర బీసీ జేఏసీ తీసుకున్న నిర్ణయాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బిఎల్పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. ఈ "ధర్మ పోరాట దీక్షలో" తాము కూడా పాల్గొంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కొట్టూర్ చంద్రకాంత్, కోడూరు స్వామి, బసవ సాయి, ఆర్టీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ను ప్రకటించడం ద్వారా అత్యధికంగా రైతులు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్నారు. రైతులు తమ పండించిన పంటను 17 తేమశాతానికి మించకుండా ప్రభుత్వం ద్వారా కేటాయించబడినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మీరు అమ్ముకున్నట్లయితే ఈ సంవత్సరం సన్న వడ్లకు 2389 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2889 రూపాయలు డైరెక్ట్ గా మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. రైతును రాజునుగా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని చైర్మెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి ఆర్డీవో నారాయణ, పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి పరకాల ట్రైనింగ్ ఎంపీడీవో విమల,పరకాల ఏపీవో ఇందిర,పరకాల ఎస్. హెచ్. ఓ.సిఐ క్రాంతి కుమార్ పరకాల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్రెడ్డి ,పరకాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ సోదా అనిత రామకృష్ణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, బుడిమే రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లల కుమార్ స్వామి, మరియు తాజా మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు, నల్లెల్ల కుమారస్వామి మార్క రఘుపతి, ఒంటేరు చిన్న సారయ్య, బండి సదానందం, మాజీ ఎంపిటిసిలుపర్నేం మల్లారెడ్డి, కొత్తపల్లి రవి, పరకాల మండల సమన్వయ కమిటీ సభ్యులు, దుబాసి వెంకటస్వామి, ఒంటేరు రామ్మూర్తి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, నడికుడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పరకాల పట్టణ కాంగ్రెస్ మరియు మైనార్టీ, యువజన నాయకులు దావు పరమేశ్వర్, మచ్చ సుమన్, ఎండి. అలీ, బొచ్చు భాస్కర్, చంద్రమౌళి, రాములు,వివిధ అనుబంధ సంఘ నాయకులు మరియు హమాలీ దాడువాయి సోదరులు ముఖ్యంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక మొరం సరఫరా చేయాలి

బొచ్చు కళ్యాణ్ సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి





**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లుకు పరకాలలో మొరం ఇసుక అందక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు. కళ్యాణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళ వారం రోజు పరకాల లోని ఇందిరమ్మ ఇండ్లను సిపిఎం పార్టీ నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇల్లు వస్తాయని సొంతింటి ఆశతో ఉన్న ఇండ్లు తీసివేసి అప్పులు చేసి నిర్మాణం చేస్తుంటే పరకాల ప్రాంతంలో ఇసుక మొరం అందక ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిర్మాణం ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల పక్క నియోజకవర్గంలో ఇసుక మొరం సబ్సిడీతో కావలసినంత ఇందిరమ్మ ఇండ్లకు అందిస్తుంటే పరకాలలో మాత్రం ఈ దుస్థితి నెలకొనడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారులు ఎమ్మెల్యే తక్షణమే జోక్యం చేసుకొని పరకాల ప్రాంతంలోని ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక మొరం తక్కువ రేటుకు ఇప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మడికొండ ప్రశాంత్ బొజ్జ హేమంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పల్లి పటేల్ గూడ గ్రామానికి చెందిన బోడిగే బుగ్గమ్మ భర్త చంద్రయ్య 60,000/- రూపాయలు, మంచాల మండలం దాద్ పల్లి అనుబంధ గ్రామం వెంకటేశ్వర తండకు చెందిన పలియా కళావతి భర్త రాజు కి 60,000/- రూపాయల చెక్కులను టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చెర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కుంట్ల ఉదయపాల్ రెడ్డి, లబ్ధిదారులు బుడిగ జంగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో నాణ్యతలేని సీసీ రోడ్డు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా





**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో సీసీ రోడ్డు భద్రత కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్పలో 31వ బ్లాక్ నుండి సాయిబాబా గుడి వరకు సీసీ రోడ్డు వేసి కేవలం నాలుగు రోజులు గడుస్తుండగా, రోడ్డుపై ఒక్క చుక్క నీరు కూడా పోయకపోవడం, నాణ్యత లేని పనులు చేయడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.సీసీ రోడ్డుపై 5000 లీటర్ల నీరు నింపిన ట్రాక్టర్ తిప్పడం వల్ల రోడ్డు దెబ్బతింటున్నా అధికారులు కనీసం స్పందించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ వారిపై ఆగ్రహం చూపుతూ "నాకు డబ్బులు వస్తే చాలు, రోడ్డు ఎలా ఉన్నా నాకేంటి" అని సవాలు విసరడం విచారకరమని అన్నారు."ప్రభుత్వ నిధులను వృథా చేస్తూ నాణ్యతలేని సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై వెంటనే విచారణ జరిపించి, లైసెన్స్ రద్దు చేయాలి. సీసీ రోడ్డు భద్రత కల్పించకపోవడం ప్రజల డబ్బును వృథా చేసినట్టే. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి. స్వామి, తిరుపతి, ఆకుకూర రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా తెలుగుదేశం, బిజెపి పార్టీల నిరసన

దాడీ కి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి.

తెలంగాణ తెలుగుదేశం జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఢిల్లీ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగులూరు చౌరస్తాలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ మంగళవారం ఉదయం తెలుగుదేశం ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం, బిజెపి పార్టీల తరఫున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఎర్రకోటకు సమీపంలో జరిగిన పేలుడు సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని, ఈ ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ గాయపడిన వారు కూడా త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. దాడిలో పాలు పంచుకున్న ఉగ్ర మూకాలను బహిరంగంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అయితే మరో సర్జికల్ స్ట్రైక్ లాంటి కార్యక్రమాలు పునరావృత్తమైతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, తెలుగుదేశం నాయకులు సత్యం గౌడ్, బుగ్గ రాములు, వాసు, శ్రీనివాస్, భాస్కర్, కృష్ణారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





**అక్షర విజేత కృష్ణ :** మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మాగనూర్ మండలంలో అడివి సత్యారం గ్రామ పంచాయతీ లో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కేంద్రానికి ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు సన్న రకం బియ్యం సెంటర్ లో గన్ని బ్యాగ్ ల ఎన్ని ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా 15 వేల బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు అనంతరం కలెక్టర్ మాగనూరు మండలం అమ్మ పల్లి, వడ్వాట్, గుడే బల్లూరు అడివి సత్యారం పంచాయతీ పరిధి లోని పీ ఏ సీ ఎస్ వరి ధన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ వారం రోజుల్లో హార్వెస్టింగ్ ఎంత ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని బస్తాలు ఉన్నాయని అడగగా వారానికి 5000 బ్యాగ్ ల బ్యాగులు వస్తాయని, ఒక లారీలో 800 ల బస్తాలు వస్తాయని అక్కడి సిబ్బంది తెలిపారు. రెండేసి కేంద్రాలు ఉన్న చోట కూలీలను పురమాయించాలని ఆమె సూచించారు. గుడేబల్లురు కేంద్రం నుంచి ఇప్పటి వరకు 1776 ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడం జరిగిందని సిబ్బంది చెప్పారు. అన్ని కేంద్రాలలో తప్పనిసరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు ప్రతి అధికారి స్థానికంగా ఉండాలన్నారు. సన్న రకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాలన్నారు. అలాగే సంచులలో ధ్యానం నింపిన తరవాత ఎర్ర దారంతో సంచులను కుట్టించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో కృష్ణ మాగానూరు తహసిల్దార్, ఎంపీడీఓ, సంబంధిత ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా కమల్ షా బియాబాని ఉర్సు ఉత్సవాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్ఏ)లో ఉర్సు ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆల్ హాజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జదే నషీన్ ఇంటి నుంచి సందల్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ఈ ఊరేగింపులో దారి పొడవున భక్తులు దర్శించుకుని భక్తితో ప్రార్థనలలో మునిగిపోయారు. ఊరేగింపు తిరిగి రాత్రి దర్గాకు చేరుకుని సందల్ మాలి చేశారు. అనంతరం సమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హాజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సజ్జదే నషీన్ గా ప్రకటించారు. ఈ ఉత్సవాల్లో ఖాజామొయినుద్దీన్, జహీర్, హైమద్ ఆలీ, ఎం.ఏ.ఆఫీజ్, మోయిజ్, ఎం.ఏ.ఖదీర్, నసీయొద్దీన్, సమీర్ తదితరులున్నారు.

# "నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు"-అందెశ్రీ



ఖమ్మం లో సాహిత్య శిఖరం అందెశ్రీకి టి జె ఫ్ జర్నలిస్టుల ఘన నివాళి

జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పొన్నెబోయిన సాంబశివరావు







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత "వీర తెలంగాణ గడ్డ వెదదల్లిన మట్టి పరిమళం "మన అందెశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లోగలఅమరవీరుల స్తూపం వద్ద తెలంగాణయూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంఅందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ.. చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య,మందులఉపేందర్, కలవకొలను హరీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వం

టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ

ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళులు.





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత, కాలమిస్ట్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ నిరుపేద, నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన, హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు మందా వెంకటేశ్వర్లు, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆన్లైన్ ద్వారా వచ్చిన సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా భూభారతి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అర్జీల పరిష్కారంలో అలసత్వ వైఖరిని కనబరుస్తున్న పలువురు తహసీల్దార్లపై కలెక్టర్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన నిర్ణయాలు తీసుకునే వరకు చూడవద్దని ఇప్పటికైనా దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సాదాబైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హత కలిగిన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదే సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఒకవేళ ఏవైనా దరఖాస్తులు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని అవి సహేతుకమైనవి అయి ఉండాలని అన్నారు. కాగా సబ్ కలెక్టర్ఆ ర్డీఓ కార్యాలయాలకు పంపించబడే అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. తదుపరి సమీక్ష నిర్వహించే నాటికి సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు.





వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ని జామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్అ న్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# 2025 డిసెంబర్ 1న ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





తిమోతి ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు.



**అక్షర విజేత ఖమ్మం:-** 2025 డిసెంబర్ ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు అల్లీపురం నందు దైవ కృపా మినిస్ట్రీస్ లోని ప్రార్థన మందిరంలో అద్భుత క్రిస్మస్ ఆరాధన మహోత్సవం ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్నదని ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో అధ్యక్షులు తిమోతి గౌరవాధ్యక్షులు వేముల సత్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రధాన కార్యదర్శి రాంబాబు అధ్యక్షతన గత నాలుగు సంవత్సరాలుగా డిసెంబర్ 1వ తేదిన ఘనంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అందరు దైవ సేవకులు పాస్టర్స్ బిషప్పులు అన్ని ఫెలోషిప్స్ హెడ్స్ పాల్గొని ప్రతిఏటా దేవుని మహిపరిచినట్లుగా ఈసంవత్సరం కూడా గత ఏడాది కంటే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ ప్రేమతో అందరిని ఆహ్వానిస్తున్నామని ఈ సెమీ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో వర్తమానికులు రాజమండ్రి, కొవ్వూరు ప్రాంతం దొమ్మేరు గ్రామంలోని పరిచర్య చేస్తున్నటువంటి ఇంటర్నేషనల్ స్పీకర్ సహోదరులు రవికుమార్ ఫ్యాషన్ ఫర్ నేషన్ మినిస్ట్రీస్ వారు చక్కని వర్తమానం అందించటానికి ఖమ్మంలో జరిగే సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకలకు వస్తున్నారని అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయకర్త రాధాకృష్ణ, సలహాదారులు ప్రసాద్ రావు, నరసయ్య, జిల్లా సమన్వయకర్త పానుగంటి రాజరత్నం, ఎర్నెస్ట్ పాల్, జార్జిములర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్?జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బహుజన భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బిల్డర్స్ వేలాది మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతిస్తూ ఇతర ప్రాంతాలకు చెందిన కార్మికులను కారు చౌకగా తెచ్చి నిర్మాణ పనులు చేయించుకుంటూ, స్థానిక భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతిస్తున్నారన్నారు. అనంతరం బహుజన భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాటల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు జన్నెపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వై. గోపాల్, సహాయ కార్యదర్శులుగా ఎం. అనిల్, సి. రవి, కోశాధికారి టి. విజయ్, కమిటి సభ్యులు అమ్ జాద్, ప్రవీణ్, శ్రీను, షేక్ సుల్తాన్, విజయ్, సాయినాథ్ లు ఎన్నికయ్యారు.నగర అధ్యక్షులు యాటల అనిల్ కుమార్ తెలిపారు.

## 17న పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయండి

ఎస్జీపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం.










**అక్షర విజేత ఖమ్మం :** ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉదాసీన వైఖరికి నిరసనగా ఈనెల 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి )రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి)సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన కృషి భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో -మేరీ ఏసుపాదం మాట్లాడుతూ దాదాపు 18 మాసాలుగా పెన్షనర్లకు రావాల్సిన నగదు బకాయిలను చెల్లించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా -వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు తమ భవిష్యత్తు జీవితాన్ని గురించి కొన్ని ప్రణాళికలను -రూపొందించుకు%ొ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**అక్షర విజేత ,గణపురం :** భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని ఆర్ట్స్ విభాగం వారిచే మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమణ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ విద్యారంగంలో నూతనంగా ప్రవేశించిన ఆధునికీకరణ ప్రభావం పై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత విద్యను అర్జించడం ద్వారా వ్యక్తిగతంగానే కాకుండా సామాజికంగాకూడాగౌరవప్రదమైన జీవనం గడపవచ్చు అని ఆర్థిక స్వావలంబనకుదోహదపడుతుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికిముందువిద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాసపోటీలు నిర్వహించిగెలిచినవిద్యార్థులకుబహుమతులు ప్రధానం చేశారు.

## అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఖమ్మంలో గోడ పత్రికలు ఆవిష్కరణ మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్.



**అక్షర విజేత ఖమ్మం:-** భారత విప్లవోద్యమ నేత ప్రతిఘటన పోరాటయోధుడు సిద్ధాంతకర్త కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ జయప్రదం కోరుతూ ఖమ్మం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీకార్యాలయంలోవాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడానికి అది పురోగమింప చేయడానికి కామ్రేడ్ సి పి తన కాలమంతా కృషి చేశాడని ఆయన నుండి మనం చాలా నేర్చుకోవాల్సి ఉన్నదని ఆయన ప్రబోధించిన లోతైన సైదాంతిక అవగాహనను ఆయన సాహసోపేతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని విప్లవోద్యమ ఎదుర్కొంటున్న అనేక అనేక సమస్యలను అధిగమించటానికి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లాగా తీవ్రమైన సైదాంతిక అధ్యయనాన్ని కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలతో కార్యకర్తలు పని చేయాలని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట రూప శిల్పి గొప్ప విజ్ఞాన వేత్త మార్క్సిస్టు సిద్ధాంతకర్త ప్రజల్ని ఆకట్టుకునే వక్తగా మంచి రచయితగా ఉద్యమ నిర్మాతగా దేశమంతటా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత ఆయనను స్మరించుకుంటూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ స్థాయిలో హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 19వ తారీఖు నాడు 41 వ వర్ధంతి సభను ఏర్పాటు చేయటం జరిగింది ఈ సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు హాజరై జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు సహాయ కార్యదర్శి షేక్ సుభహాన్ నాయకులు లక్ష్మి,మోహన్ రావు, సంఘక్కా మస్తాన్,ప్రసాద్, శ్రీనివాస్ జాన్ రెడ్డి,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# సోయాబీన్ కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్







**అక్షర విజేత :** నిజామాబాద్ ప్రతినిధి ??బోధన్ మండలం చిన్నమావంది గ్రామంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి తనిఖీ చేశారు. కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. సోయాబీన్ పంట నాణ్యత??తేమ శాతంను పరిశీలించిన కలెక్టర్??ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల సోయాబీన్ సేకరణ జరిపారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద యంత్రం సహాయంతో పంటను శుభ్రం చేస్తున్న తీరును గమనించి??అధికారులకు సూచనలు చేశారు. రైతులు పంట ఉత్పత్తులు తెచ్చిన వెంటనే తేమ ?? శాతానికి లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను జాగ్రత్తగా సీ డబ్ల్యూసీ గోడౌన్ లకు తరలించాలని అన్నారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని??ఆదేశించారు. కాగా??మొక్కజొన్న??సోయాబీన్ సేకరణకు సంబంధించి పట్టా రైతు బయోమెట్రిక్ వేలి ముద్రను తప్పనిసరిగా తీసుకోవాలనే నిబంధనను అమలు చేస్తుండడం వల్ల తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు కౌలు రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ??ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని??సడలింపు ఇవ్వాల్సిందిగా రైతుల పక్షాన మరోమారు కోరతామని అన్నారు. కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్??వ్యవసాయ అధికారి సంతోష్??స్థానిక అధికారులు ఉన్నారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ డే



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యూనియన్ బ్యాంకు స్థాపించి 107 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఫౌండేషన్ డే ని ఇబ్రహీంపట్నం యూనియన్ బ్యాంకు బ్రాంచ్ నందు ఘనంగా నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ రవి కేక్ కట్ చేసి అందరికి పంచారు. బ్యాంకు సిబ్బంది అందరూ ఒకరికొకరు ఫౌండేషన్ డే శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ మేనేజర్ రిషికేష్, క్రెడిట్ ఆఫీసర్ నవీన్ నాయక్, బ్యాంకు సిబ్బంది లయన్ కె.వి. రమేష్ రాజు, బ్యాంకు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్ జిల్లాలో ఎన్కౌంటర్

### అప్రమత్తమైన ములుగు జిల్లా పోలీసులు





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పాలెం గ్రామ సమీపంలో వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. వరుస ఎన్కౌంటర్ల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది ములుగు జిల్లాలోని వెంకటాపురం వాజేడు. మండలాలు చత్తీస్గడ్. రాష్ట్ర సరిహద్దులు కావడంతో వచ్చే పోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వ్యక్తుల నుండి పూర్తి వివరాలు సేకరించి. పంపించడం జరిగింది. ఈ తనిఖీలలో ఎస్సై సాయి కృష్ణ. సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ రోడ్ సమస్యపై చర్యలు ప్రారంభం లింగాల జగదీశ్ చందర్ రెడ్డి





**అక్షర విజేత:రఘునాథపల్లి :** గత రెండు వారాల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా ఇబ్రహీంపూర్ గ్రామ చెరువుకు ఆనుకుని ఉన్న మత్తడి బాట పూర్తిగా కొట్టుకుపోవడంతో గ్రామ ప్రజలు రాకపోకలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు మరియు వృద్ధులు చెరువు చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జనగాం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి గారు ఈ రోజు గ్రామానికి విచ్చేసి, చెరువు మత్తడి వద్ద పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువులో మిగిలిన మట్టి, రోడ్డు కోత, ప్రజల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా రాకపోకలకు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, “ఇబ్రహీంపూర్ గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న శాశ్వత బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే వాస్తవ రూపం దాల్చేలా కృషి చేస్తాను. ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి చొరవతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని స్వయంగా కలసి సమస్యపై చర్చించి అవసరమైన నిధులను మంజూరు చేయించేందుకు, ప్రణాళికా విభాగం ద్వారా తక్షణ చర్యలు తీసుకునేలా చూడగలమని హామీ ఇస్తున్నాను” అని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం స్థానిక నాయకులతో కలిసి ఎల్లప్పుడూ పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరసింహ, జిల్లా నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, శివరాత్రి వెంకటేష్, మండల నాయకులు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, మేడిపల్లి నరేష్, గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక టీజీవో భవన్ నందు అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షత నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, బకాయి పడ్డ డి ఎ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నీ వెంటనే అమలు చేసి మెరుగైన పిఆర్సి ని ఇవ్వాలని, ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్ లీవ్, బకాయిలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, సెప్టెంబర్ నెలలో జరగవలసిన డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటు చేసి వివిధ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్ల ఇవ్వాలని కోరడమైనది. ఈ మధ్యన విడుదల చేసిన కొన్ని బకాయిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని తీర్మానించడం అయినది ,మరియు 2026 సంవత్సరపు నూతన డైరీ గురించి కూడా కార్యవర్గంలో చర్చించడమైనది, ప్రభుత్వ పథకాలను కార్యక్రమాలను టీజీవో డైరీ ద్వారా యాడ్ రూపంలో ఇవ్వడానికి గౌరవ కలెక్టర్ గారు జిల్లా అధికారులు సహకరించాలని కోరడమైనది. 2026 టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని తీర్మానించడం అయినది. నూతనముగా రాష్ట్ర కార్యవర్గంలో ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్ ని జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించి అభినందించడమైనది, జిల్లా కార్యవర్గంలో ఖాళీ అయిన స్థానాలకు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ 2 గా గంగవరపు నరేందర్ సబ్ రిజిస్టర్ ను, ఉపాధ్యక్షులుగా జి రమేష్ బాబు హెడ్మాస్టర్ ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కార్యవర్గం తీర్మానించడమైనది. ప్రజాకవి అందెశ్రీ గారి అకాల మరణానికి జిల్లా కార్యవర్గం ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్, హరీష్, పుష్పరాజ్, సింహాచలం, డాక్టర్ బి బాబు రత్నాకర్, భాస్కర్ రావు, తమ్మిశెట్టి శ్రీనివాస్, బానోతు నాగేశ్వరరావు, మోదుగు వెంకటేశ్వర్లు , మల్లయ్య, తాజుద్దీన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి అని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్.....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ జిల్లా దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళి కంగా, సాంస్కృతికంగా మరియు సామాజికంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని, అయినప్పటికీ అభివృద్ధి పరంగా తీవ్ర వెనుక బాటుతనం కొనసాగుతుందని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ తెలిపారు. దేవరకొండను తక్షణమే స్వతంత్ర జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆయన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, దేవరకొండ ఖిల్లా చారిత్రకంగా పద్మరాజుల పాలనలో పరిపాలనా, సైనిక మరియు సాంస్కృతిక కేంద్రంగా నిలిచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకెళ్లబడిందని చారిత్రక వాస్తవాన్ని గుర్తు చేశారు. ఆయన అభిప్రాయంలో, ఈ ప్రాంతానికి చారిత్రక గుర్తింపు ఉన్నప్పటికీ ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు సరైన స్థాయిలో చేరలేకపోయాయి దేవరకొండ మరియు పరిసర ప్రాంతాల్లోఉన్న ప్రధాన సమస్యలను ఆయన వివరించారు:ఉన్నత విద్యా సదుపాయాలు తక్కువప్రభుత్వ వైద్య వ్యవస్థ బలహీనంగా ఉందిఆడపిల్లల విద్య, రక్షణ సమస్యలు ఇప్పటికీ తీవ్రముగా ఉన్నాయిగిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, వసతి వంటి కనీస వసతులు అందు బాటులో లేవుజిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది. దేవరకొండ జిల్లాగా రూపుదిద్దుకుంటే పరిపాలన ప్రజలకు దగ్గరవుతుంది. అభివృద్ధి అన్ని గ్రామాల వరకూ సులభంగా చేరుతుంది. ఇది ప్రాంత ప్రజల హక్కు మరియు సామాజిక న్యాయానికి కీలకమైన అంశం అని బాబురాం నాయక్ పేర్కొన్నారు అదనంగా ఆయన తెలిపారు ప్రస్తుతం దేవరకొండ నుండి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే దాదాపు 160 కిలోమీటర్లు ప్రయాణించాలి. అదే విధంగా డిండి మండలం ప్రజలు నల్లగొండకు చేరుకోవాలంటే సుమారు 130 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. ఈ విస్తారమైన దూరాల మధ్యలో ప్రజలకు సహాయపడే ఏ ‘భోగి’ కేంద్రం లేదా ఉప పరిపాలనా కేంద్రం లేదు. దీంతో ప్రజలు ప్రతీ చిన్న ప్రభుత్వ పనికీ పెద్ద ఖర్చు, సమయం వెచ్చించాల్సి వస్తోంది. దేవరకొండను జిల్లాగా చేస్తే ఈ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది, ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు సమృద్ధిగా అందుతాయి అని ఆయన స్పష్టం చేశారు.మా డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించుకుంటాం. త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ నేతలు మరియు జాతీయ పార్టీలకు అధికారిక ప్రతినిధి పత్రం సమర్పిస్తాము. ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లాకు సంబంధించిన ఉద్యమం కొనసాగిస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేతావత్ మహేందర్, కోర్ర మకట్‌లాల్, రామావత్ సాయి, కట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమునకు విరాళము అందజేత....





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ భవన నిర్మాణమునకు మంగళవారం తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు వచ్చిన పెన్షనర్స్ శ్రీమతి కోన యాదమ్మ తన కోడలు శ్రీమతి కోన శశికళతో కలిసి భవన నిర్మాణ నిధికి రూ. 10,116 విరాళం ప్రకటించి రూ.2,000 అందజేసినారు మరియు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ సపావత్ నందులాల్ రూ. 5,000 భవన నిర్మాణ నిధికి కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం సభ్యులు భవన నిర్మాణమునకు విరాళాలు అందజేయడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. త్వరలో పూర్తిచేసి వాడుకలోకి తెస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్రెడ్డి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, తాడూరు సత్యం,అలంపల్లి శ్రీనివాసులు, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య,కర్నాటి సత్యనారాయణ, లక్ష్మనాచారి తదితరులు పాలుగొన్నారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన నవీన్ రావ



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగిందని తెలుసుకొని అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని,వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారం మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు. వారి వెంట మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, కొక్కు సునీల్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవితకు ఆహ్వానం పలికిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్...





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి ముదిగొండ చౌరస్తాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవితకు 42% బీసీ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగం రాజకీయ రంగంలో మాకు మద్దతుగా ఉంటూ రిజర్వేషన్ సాధించేవరకు మీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు తర్వాత ఆమె వెంట కొమ్మేపల్లి గ్రామంలో ఉన్నటువంటి గిరిజన బాలుర స్కూళ్లకు వెళ్లి ఆమెతోపాటు స్కూళ్లలో ఉన్న పలు సమస్యలపై చర్చించి పాలుపంచుకున్నారు ఈ కార్య క్రమంలో చొల్లేటి భాస్కరాచారి రెడ్డి కోటేశ్వరరావు వరికుప్పల శీను, పున్న వెంకటేష్, అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య, పున్న బిక్షమయ్య, భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### మార్క్ పేడ్ ప్రతినిధి డిఎం చంద్రమౌళి, యువరాజ్ సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి.






**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలోని మార్క్ పెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి, మార్క్ పేడ్ ప్రతినిధి డి ఎం, చంద్రమౌళి, యువరాజ్ అధికారులు డైరెక్టర్లు కలిసి ప్రారంభించారు. సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్ మొక్క జొన్న కు రూ,, 2400 గిట్టుబాటు ధర చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించాలని సూచించారు. అలాగే ఎకరాకు 25 క్వింటాల్ మాత్రమే కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు మొక్క జొన్న పంట ను 14 శాతం తేమ మించకుండా అర బెట్టి తీసుకురావాలని సూచించారు. 20 రోజులలోపే డబ్బులు పొందుతారని తెలిపారు. అనంతరం డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వెల్లటూరులో రెండో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెల్లటూరు గ్రామంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కోసం రెండో సెంటర్ ఏర్పాటు చేయాలని డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి డి ఏమ్ చంద్రమౌళి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని డి ఎం ని కోరారు. రైతుల సౌకర్యార్థం కచ్చితంగా రెండో సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ కేంద్రానికి వచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్,జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మార్క్ పేడ్ ప్రతినిధి డిఎం చంద్రమౌళి, యువరాజ్, డైరెక్టర్లు వెల్లటూరు శ్రీకాంత్ రెడ్డి, దేగ శేఖర్ యాదవ్, సీఈఓ నాగరాజు సొసైటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ శేఖర్ గౌడ్ మరణం పట్ల బీసీ సేన నాయకులు తీవ్ర సంతాపం



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్‌నగర్ టౌన్ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి మరిది కీ.శే. రాజ శేఖర్ గౌడ్ అకస్మిక మరణం పట్ల బీసీ సేన నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బీసీ సేన సభ్యులు మిలీనియం టౌన్ షిప్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మస్థైర్యం ఇచ్చారు. మరణించిన రాజేష్ ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జక్కుల జలజ, స్రవంతి, అరుణ, కత్తి చంద్రశేఖర్ అప్ప, జమాల్పూర్ చందూలాల్, మేకల వెంకటేష్, తంగెడపల్లి శంకర్, జూపల్లి చంద్రశేఖర్, మొలగసి నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

# మృత్యువు ఒడిలా తయారైన షాద్నగర్ పట్టణ చౌరస్తా

**ప్రస్తుతం ఉన్న రోడ్లు ఏమాత్రం సరిపోని పరిస్థితి**

**షాద్నగర్ చౌరస్తాలో నాలుగు వైపుల నుండి నడిచే పాదాచారులకు వెంటనే పై వంతెనలు నిర్మించాలి.**

**షాద్నగర్ పట్టణంలో నాలుగు వైపులా కూడా రోడ్డు విస్తరణ తప్పక చేయాల్సిందే**

**మఠం ఋషికేష్ బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు**





**అక్షర విజేత షాద్నగర్ :** 20 సంవత్సరాలకు క్రితం షాద్నగర్ ఇప్పుడున్న షాద్నగర్కు జనాభా పదింతలు పెరిగింది కాలానుగుణంగా జనాభా, వాహనాల రద్దీ స్కూల్లు, కాలేజీలు, బస్సులు, లారీలు వంటి ఎన్నో వాహనాలు నిత్యం రద్దీగా వెళ్తూ ఎన్నో యాక్సిడెంట్ పాలవుతున్న పరిస్థితి అలాగే హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నాం, ప్రతి కుటుంబంలో రెండు బైకులు ఒక కారు ఉండనే ఉన్నాయి కానీ వాటికి అనుగుణంగా రోడ్డు విస్తరణ,పైవంతనలు, ట్రాఫిక్ సిగ్నల్ ను పాటించడం వంటి ఎన్నో ఆధునీకరణకు అలవాటు పడని ప్రజానికం నేనంటే నేను ముందుగా వెళ్లాలని తొందరపాటు, అందులో రోడ్డు దాటే విద్యార్థులు, వ్యాపారస్తులు, లారీలు, మరెన్నో హెవీ లోడ్ వెహికల్స్ నిత్యం చౌరస్తాలో కనిపిస్తున్నాయి వాటన్నిటినీ దాటుకొని మనిషి రోడ్డు దాటడమంటే కత్తి మీద సాములాంటి పని ఎక్కడ చూసిన నిత్యం రద్దీగా ఉండే షాద్నగర్ పట్టణ చౌరస్తా వీధి వ్యాపారస్తులు, ఆటో జీప్ వాలాలు, ఇలా ఎన్నో రకాల వాహనాలు ప్రయాణించే సమయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో దుర్ఘటనలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోయారు కావున ఆర్ అండ్ బి, షాద్నగర్ ఎమ్మెల్యే గారు, ట్రాఫిక్ పోలీస్ అధికారులను మరియు ఇతర ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ యొక్క షాద్నగర్ ట్రాఫిక్ అంశంపై చొరవ చూపి రోడ్డు యాక్సిడెంట్ బారిన పడకుండా ప్రజలను కాపాడాలని, హైదరాబాద్ నుండి మహబూబ్నగర్ రోడ్డువైపు కొత్త రోడ్డు వేసినా కూడా కొన్ని మరమ్మతుల కారణంగా మళ్ళీ గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రభుత్వం వెంటనే అంశంపై చర్చకు జరిపి పాదాచారులకు పై వంతెనలు నిర్మించేలా ప్రణాళిక చేపట్టాలని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ తమ యొక్క ప్రకటన ద్వారా తెలియజేశారు....

# జిల్లా వేరు ఎమ్మెల్యే వేరు కానిస్టేషన్ వేరు

**పెద్ద శంకరంపేట్ రేగోడు ప్రజలకు పాలనలో గందరగోళం**

**మమ్మల్ని సంగారెడ్డిలో కలపండి" అంటూ పెరుగుతున్న డిమాండ్**

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న పెద్ద శంకరంపేట్ మరియు రేగోడు మండలాలు సంవత్సరాలుగా పాలనా వ్యూహాలలో స్పష్టత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పెద్దశంకరపేట మండలం మెదక్ జిల్లాతోనే ఉన్నప్పటికీ ఇది నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోకి రావడం, మరోవైపు రేగోడు మండలం మెదక్ జిల్లాలోనే ఉండి అందోల్ నియోజకవర్గ పరిధిలో చేరడం వల్ల ప్రజల సేవలు, అభివృద్ధి పనులు, పరిపాలనా సంబంధిత వ్యవహారాల్లో గందరగోళం నెలకొంది. జిల్లా పరిపాలన ఒకవైపు, ఎమ్మెల్యేల పరిధి మరోవైపు, పోలీసు స్టేషన్ మరియు రెవెన్యూ వ్యవస్థలు మరో మార్గంలో ఉండడంతో సాధారణ ప్రజలకు ఏ సమస్య చెప్పాలన్నా ఎక్కడకు వెళ్లాలనే విషయంలో స్పష్టత లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామాల్లో మౌలిక సేవలు, రేషన్, పెన్షన్లు, వ్యవసాయ బోర్లు, రేషన్ కార్డు సవరణలు, విద్యుత్ సమస్యలు, ఆసుపత్రి సిఫారసులు వంటి పనులు చేసుకోవడానికి మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుండగా, అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాల్లో మాత్రం నారాయణఖేడ్ లేదా అందోల్ ఎమ్మెల్యేల కార్యాలయాలను సంప్రదించాల్సి వస్తోంది. ఈ విభిన్న వ్యవస్థల మధ్య ప్రజలు తమ అవసరాలను ఎక్కడ ఉంచాలో అర్థం కాక సమస్యలు పరిష్కారం కాని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానికుల మాటల్లో, "ఏ పని చేయించుకోవాలనుకున్నా ముందుగా ఏ కార్యాలయానికి వెళ్లామనే సందిగ్ధంలోనే సమయం పోతుంది. మెదక్ వెళ్ళాలి అంటారు, కొన్ని విషయాల్లో నారాయణఖేడ్ దగ్గరకు వెళ్ళమంటారు, మరికొన్నింటిలో అందోల్ పరిధి అంటారు. పోలీస్ స్టేషన్ హద్దులు కూడా వేరేలా ఉండడంతో చిన్న గొడవైనా పరిష్కారం ఆలస్యమవుతుంది" అని వారు అంటున్నారు. పెద్దశంకరపేట నుండి మెదక్ కు ప్రయాణించడానికి రోడ్డు దూరం మరియు రవాణా సౌకర్యాల లేమి కూడా ప్రజలకు అదనపు భారం అవుతోంది. రేగోడులో కూడా ఇదే పరిస్థితి ఉండడంతో స్థానికులు అభివృద్ధి అంశాల్లో పక్క మండలాలతో పోలిస్తే వెనుకబడినట్టుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేస్తున్నారు. పెద్దశంకరపేట మండలం, రేగోడు మండలాలను పరిపాలనా, అభివృద్ధి, నియోజకవర్గ, కానిస్టేషన్ వ్యవస్థల పరంగా సంగారెడ్డి జిల్లాలో కలిపితే ప్రజలకు సేవలు ఒకే దారిలో అందుతాయని చెబుతున్నారు. సంగారెడ్డి కేంద్రం భౌగోళికంగా దగ్గరగా ఉండటం, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండటం, అక్కడి కార్యాలయాల దగ్గర సంబంధాలు సులభంగా ఏర్పడతాయని వారు అంటున్నారు. మండలాల్లో పలువురు ప్రజలు గత కొన్ని నెలలుగా ఈ విషయంలో గ్రామస్థాయి సమావేశాలు, ప్రతినిధి బృందాల ద్వారా తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. "మా పాలన మా దగ్గర ఉండాలి. అభివృద్ధి, సేవలు,





ప్రజా సమస్యల పరిష్కారం ఒకే విధంగా సాగాలి. దాని కోసం మా మండలాలను సంగారెడ్డిలో కలపడం అవసరం" అని వారు సమగ్రంగా అభిప్రాయపడుతున్నారు. ప్రజల అభిప్రాయాలు పెరుగుతున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన వర్గాలు ఈ అంశంపై చర్చలు ప్రారంభించే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రజల మాట స్పష్టంగా ఒకటే సరిహద్దులు కాగితాలపై కాక, జీవనంలో స్పష్టత ఇవ్వాలి, రోజువారీ సమస్యలకు సరళ పరిష్కారం కావాలి, అందుకు పరిపాలనా సరిహద్దుల పునర్విభజన అవసరం. ఇప్పుడు ఈ డిమాండ్ పై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నది ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# అబుల్ కలాంగులాంమొహియుద్దీన్ 137 వ జయంతి వేడుకలు







**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**

**అక్షర విజేత ముదిగొండ /ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విద్యా వ్యాప్తికి కృషి చేసిన యోధుడు, భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనమండలి మాజి సభ్యులుపోట్లనాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు . ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సామినేని వెంకటయ్య,కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓబీసీ,%బా%, మైనారిటీ, ఐ యన్ టి యు సి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, జహీర్, గడ్డం వెంకటయ్య,నూకారపు వేంకటేశ్వరరావు,బీరెడ్డి రమేష్, ముక్రం, ఫజల్ ,బందేల నాగార్జున, చంద్రిక, జాని, రమణ, సందీప్, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముదిగొండమండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాదయాత్ర గుర్తు గా నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరబద్రం మరియు మండల కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని చూచించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్ మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూరి వెంకటరెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య గోకినపల్లి బీసీ సెల్ అధ్యక్షులు మీగడ నాగేశ్వరావు పమ్మి కాంగ్రెస్ నాయకులు శివ గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్ల సత్యనారాయ పుల్లయ్య గంట శ్రీను మస్తాన్ పాల్గొన్నారు

# బొమ్మనపల్లి లో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దేశిని చిన్నమల్లయ్య వర్ధంతి



**అక్షర విజేత: చిగురుమామిడి :** ఇందుర్తి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దేశిని మల్లయ్య 8వ వర్ధంతి కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని వారి స్వగ్రామమైన బొమ్మనపల్లిలో కుటుంబ సభ్యులు, గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పాత ఇందుర్తి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా 4 సార్లు గెలిచి ప్రజలకు ఎంతగానో సేవలందించారని గుర్తు చేశారు. బొమ్మనపల్లి గ్రామంలో నాలుగు సార్లు సర్పంచ్ గా గెలుపొంది గ్రామంలో ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్లు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఆయన జీవితం కొనసాగిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాత్ర మరిచిపోలేమన్నారు. ఆయన ఆశయాల్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశిని చిన్న మల్లయ్య సతీమణి రాజవ్వ, కుమారులు లక్ష్మణ్, కుమార్, కూతురు ఎల్లవ్వ, బొమ్మనపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు వీరగోని విజ్జగిరి, దేశని రాజయ్య, తాళ్లపల్లి సత్యం, చంద్రయ్య, తాళ్లపల్లి కుమార్, లింగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట మండల విద్యుత్ ఏఈగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ



**అక్షర విజేత పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట మండలానికి నూతన విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇదే మండలంలో ఏఈగా సేవలు అందించిన ఆయన, పాపాన్నపేట ఏఈగా పనిచేసి మళ్ళీ తిరిగి పెద్ద శంకరంపేటకు బదిలీ కావడం జరిగింది. ప్రాంతీయ ప్రజలకు అప్పటికే పరిచయం ఉన్న అధికారి కావడంతో ప్రజలు, గ్రామ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండల పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, లైన్ల అప్గ్రేడేషన్, ట్రాన్స్ఫార్మర్ నిర్వహణ, తక్షణ స్పందనతో సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో సమన్వయంగా ముందుకు సాగుతామని చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్ సంబంధిత ఏ విధమైన సమస్యలు ఉన్నా కార్యాలయానికి వచ్చి నేరుగా కలవొచ్చని, ప్రజల అవగాహనతో సమస్యలను త్వరగా పరిష్కరించగలమని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలో సిబ్బంది, లైన్మెన్లు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నామని ఏఈ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ మోహన్ బాబు విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

# అజ్ఞాన చీకటిలో విజ్ఞానజ్యోతి మౌలానా అబుల్ కలాం ఆజాద్

**ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్**



**అక్షర విజేత: హన్మకొండ/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికుడ మండలం లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశాన్ని విద్యావంతుల దేశంగా మార్చడానికి ఎన్నో ప్రముఖ విద్యాలయాలను నెలకొల్పిన భారత విద్యా వ్యవస్థ సృష్టికర్త విద్యా వైతాళికుడు దేశ ప్రథమ విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. ప్రపంచంలో అణుబంబు లాంటి శక్తివంత ఆయుధం ఏదైనా ఉందంటే అది కేవలం విద్య మాత్రమేనని, ప్రపంచాన్ని జయించాలన్న చంద్రుని పైకి ఎగరాలన్న ఆర్థిక సంక్షేమం నుంచి బయటపడాలన్న దేశ జీడీపీ పెరగాలన్న కుటుంబ సంక్షేమ జ్ఞాన సమకార్జున మానవ సంబంధాలు శాంతిస్థాపన తదితరులు అన్నింటికీ మూలం విద్య మాత్రమేనని అలాంటి భారత దేశాన్ని విద్యా దేశంగా మార్చడానికి ఎన్నో విశ్వవిద్యాలయం నెలకొల్పిన మహానుభావుడు మౌలానా కలాం ఆజాద్ అని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు విశిష్ట సేవలు అందించిన వ్యక్తిని అతని సంస్కరణలు నేటికీ దేశానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, నిడిగొండ అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ సంస్థ సమక్షంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ( వీసీపీసీ) ఏర్పాటు



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ నర్వ :** నర్వ మండలం లంకాల గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సమక్షంలో గ్రామ కార్యదర్శి రాజబాబు గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాలని,బాల్య కార్మికులు లేకుండా చేయాలని,కమిటీ కీలకం గా పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి బాల్య వివాహలు జరగొద్దని వాటికి గల శిక్షలు జరిమానాల గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య వివాహ,బాల్య కార్మిక రహిత గ్రామం గా నిలపాలని కోరారు. సంస్థ జిల్లా లో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. బాల్య వివాహాలు,బాల కార్మికుల సమాచారం తెలిస్తే వెంటనే 1098 అనే చైల్డ్ హెల్ప్ లైన్ కు 100 (పోలీస్) కు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అధికారి సి. అఖిల రెడ్డి, అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్ లు,పంచాయతీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.దామోదర రెడ్డి,పూజారులు,యువత గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేవల్లి మండలం కేంద్రం లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గోపాల్పేట్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు**

**సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్**



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండలం కేంద్రం తో పాటు పలు గ్రామాలలో ఖరీఫ్(వానకాలం)(2025-26)వరి ధాన్యం కొనుగోలు కేంద్ర (ఐకేపీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్యశీలా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు,నాగపూర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ దొడ్డి చెన్నకేశవులు, అలాగే సుధాకర్, సురేష్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల కలాం ఆజాద్ జయంతి వేడుకలు









**అక్షర విజేత :** నిజామాబాద్ ప్రతినిధి ??భారతరత్న??కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి??ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ?? ఏళ్లు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి??జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా??కవిగా? ?తత్వవేత్తగా?? విద్యావేత్తగా?? రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ ??వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్??కిరణ్ కుమార్??జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి??వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 08 మందికి 80,000 వేల రూపాయల జరిమానా




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం వాహనాలు తనిఖీ చేయగా 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగామంగళవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 9 మందికి 80,000/- వేల రూపాయల జరిమానా ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష, విధించారు జైలు శిక్ష పడిన అతని వివరాలు ఈ. కిషోర్ తండ్రి మోజు వయస్సు 60 సంవత్సరములు గ్రామం ముత్యంపేట మండలం తొగుట ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# జగద్గిరిగుట్టలో గంజాయి నిర్మూలనకు ప్రజల గళం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** "గంజాయిలేని సమాజం నిర్మిద్దాం జగద్గిరిగుట్ట నుంచి ప్రారంభిద్దాం" అనే పిలుపుతో జగద్గిరిగుట్ట కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, బస్తీ కమిటీలు, రాజకీయ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు ఏకమయ్యారు. గంజాయి వ్యతిరేక పోరాటాన్ని సమగ్ర ఉద్యమంగా మార్చాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తీ కమిటీ ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకం, సేవనానికి కఠిన చర్యలు తీసుకోవాలని,గంజాయి కేసులో ఎవరైనా పట్టుబడితే వారిని ప్రాంతం నుండి బహిష్కరించాలని,ప్రతి బస్తీలో 'గంజాయి వ్యతిరేక కమిటీలు' ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించాలని తీర్మానించారు.అదేవిధంగా ఈ నెల 14న బాలల దినోత్సవం సందర్భంగా వేలాదిమంది పాల్గొనే మానవహారం (హ్యూమన్ చైన్) ఏర్పాటు చేసి, "గంజాయి రహిత జగద్గిరిగుట్ట" ఉద్యమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు నాయకులు తెలిపారు.అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, "గంజాయిలేని జగద్గిరిగుట్ట మన అందరి లక్ష్యం" అని గళమెత్తారు. ఇది ఆరంభం మాత్రమే %-% గంజాయి రహిత సమాజం కోసం ప్రజల ఏకతైజ్యం కొనసాగనుంది.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకుడు యేసు రత్నం, మండల కార్యదర్శి స్వామి,జనసేన నాయకుడు సతీష్, బిజెపి నాయకులు హనుమంతు చారి, రాజు యాదవ్, నరసింహా రెడ్డి, సుంకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలి

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్ :** ఢిల్లీలోని సోమవారం రాత్రి ఎర్రకోట వద్ద పేలుడు జరిగి చాలా మంది అమాయకులు ప్రాణాలు వదిలారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబాలకు ఆ దేవుడు దైర్యాన్ని ప్రసాదించాలనికోరుకుంటుననన్నారు. భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు భారత దేశాన్ని దెబ్బ తీయాలనీ ఎన్ని ఉగ్రవాద కుట్రలు చేసిన దానిని ఎదురుకునే శక్తి భారత దేశానికి ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ అంటే చూపించిందన్నారు. భారతను ప్రపంచ దేశాలు ప్రశంశించాయన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగురోడును పూర్తి చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ ఉన్న రింగ్ రోడ్డును పూర్తి చేయాలని గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ పార్టీ నాయకులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు 23 కిలోమీటర్ల పొడుగు తో 230 కోట్లతో ఏర్పాటు చేసి ఈ రింగ్ పది సంవత్సరాలు గడిచిన పూర్తి కాకపోవడంతో గజ్వేల్ లోకి నాగపూర్ హైవే మెదక్ తూప్రాన్ సంగారెడ్డి మీదుగా వచ్చే హెవీ వెహికల్స్ కంటైనర్ గజ్వేల్ టౌన్ లోకి రావడం వల్ల ట్రాఫిక్ జామ్ అయి ఎన్నో యాక్సిడెంట్ అయి కాళ్లు చేతులు విరిగి ఎంతో మంది ప్రజలు తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగినది కావున కెసిఆర్ హయంలో చేపట్టినటువంటి రింగ్ రోడ్డు 10 సంవత్సరాలు గడిచిన పూర్తి చేయకపోవడం లో కేసీఆర్ విఫలమైందికావున ఇప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ చొరవ తీసుకొని కేవలం 60 మీటర్లు పెండింగ్ లో ఉన్న రోడ్డును పూర్తి చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి రింగ్ రోడ్డును పూర్తి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం సిపిఐపార్టీ నాయకుల మొట్ట శ్రీను రుద్రారం బిక్షపతి వెంకట చారి ఎండి షాదు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## తెలంగాణ భూముల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ భూములను కొందరు భూ బకాసురులు కబ్జా చేస్తున్నారని, పరిరక్షించాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య మంగళవారం ఇబ్రహీంపట్నం తహసిల్దార్ సునీత రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మంగళ్ పల్లి, చింతపల్లి గూడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 56, 57, 58, 60 ప్రభుత్వ భూమిలలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు జరుపుతున్నారని అన్నారు. ఈ సర్వే నెంబర్ల మీదుగా పోయే పులంద్రీ వాగులో కూడా రాళ్లు, రప్పలు మట్టి పోసి వాగును పూడుచుతున్నారని అన్నారు. మోకాపైకి సంబంధిత అధికారులను పంపించి అక్రమ ఇండ్ల నిర్మాణాలను నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకొని సర్వే చేయించి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ కు మంచి భవిష్యత్తు ఉంటుంది: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ కు మంచి భవిష్యత్తు ఉంటుందనీ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన వికారాబాద్ నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరుఐ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ముఖ్యపాత్ర వహించిందని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో వారికి మంచి రోజులు ఉంటాయని అన్నారు. అంతేకాక ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, టీపిసిసి స్పోకెన్ పర్సన్ గౌరీ సతీష్ ,ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ సంతోష్ , మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శంకర్, నర్సింగ్ నాయక్, సురేష్, మాన్సింగ్, వెంకటేశం. మరియు వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చాపల శ్రీనివాస్,యాదగిరి, మరియు నాయకులు, జాఫర్,రాములు యాదవ్, మండల కోఆర్డినేటర్లు సిద్దు, విజయ్ కుమార్,,వెంకట్, రంగయ్య, నందు మరియు వివిధ గ్రామాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తాం



## అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారతమాత భజన పరివార్ ఇందూర్ నిర్వహిస్తున్న ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తాయని యువతలో భక్తి,?సేవా భావం పెంపొందిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శ్రీ లింగేశ్వర గుట్ట ఆశ్రమంలో భారతమాత భజన మండలిఇందూర్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమాధిపతులు శ్రీ శ్రీ శ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్, శ్రీ శ్రీ శ్రీ మధుసూదన నంద సరస్వతి మహారాజ్ లు నేతృత్వం వహించి భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.. "ధర్మో రక్షిత రక్షిత:" ధర్మాన్ని మనం కాపడితే ధర్మం మనల్ని కాపాడుతుందని, హిందూ సనాతన ధర్మం పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. మన హిందూ ధర్మం ఎంతగా పెరుగుతుందో దానికి హిందూ వ్యతిరేక శక్తులు కూడా అంతగా తయారవుతున్నాయని, దీన్ని పసిగట్టి మన హిందూ ధర్మ ప్రచారానికి నారీశక్తి ముందువరుస లో ఉండాలని సూచించారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్,?శ్రీ శ్రీ శ్రీ మధుసూదన నంద సరస్వతి మహారాజ్ సనాతన ధర్మంపై లోతైన ప్రవచనాలు ఇచ్చి భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం అందించారు. మహారాజుల ఉపదేశాలతో భక్తులందరూ మనోనిగ్రహం, భక్తి, సేవా స్ఫూర్తి సూత్రాలను ఆచరణలో పెట్టాలనే సంకల్పం వ్యక్తం చేశారు. భజన పరివార్ సభ్యులు చేసిన భజనలు, హారతులు, జపాలు గుట్ట అంతటా పవిత్రతను నింపాయి.కార్యక్రమ విజయవంతం కోసం కృషి చేసిన నిర్వాహక భక్తులకు, సేవకులకు అందరికీ మహారాజులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు వైట్ల.సుబ్బారావ్, ప్రముఖ వక్త.లక్ష్మణరావు, సుబేదార్, గణేష్, గంగా కిషన్,కాపర్తి గురుచరణ్, బీజేపీ నాయకులు మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, మఠం పవన్, మారవార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ బిస్లేరీ ప్లాస్టిక్ రహిత విశ్వవిద్యాలయంగా ఉండడమే లక్ష్యం



**అక్షర విజేత గజ్వేల్ :** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఎస్ కె ఎల్ టీ జి హెచ్ యు ములుగు సిద్దిపేట జిల్లా బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కీలకమైన ఒప్పందంపై 2025,అక్టోబర్ 11న సంతకాలు చేశాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 'బాటిల్స్ ఫర్ ఛేంజ్' అనే సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ఈ భాగస్వామ్యం కుదిరింది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులు, సిబ్బందిలో సామాజిక స్పృహను పెంపొందించడం, ప్లాస్టిక్‌ను బాధ్యతాయుతంగా పారవేసి రీసైక్లింగ్ చేసేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా ఉద్యానవర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజ రెడ్డి మాట్లాడుతూ, ఈ 'బాటిల్స్ ఫర్ ఛేంజ్' కార్యక్రమం ప్లాస్టిక్‌ను కేవలం వ్యర్థంగా కాకుండా, రీసైక్లింగ్‌కు ఉపయోగపడే విలువైన వనరుగా గుర్తించాలని ఆయన సందేశం ఇచ్చారు. ఈ ఒప్పందం కింద, యూనివర్సిటీ ఉపయోగించిన ప్లాస్టిక్‌ను ప్రాంగణం నుంచే వేరు చేసి శుభ్రంగా రీసైక్లింగ్‌కు పంపడం ప్లాస్టిక్‌ను వ్యర్థంగా కాకుండా, రీసైక్లింగ్‌కు ఉపయోగపడే వనరుగా గుర్తించేలా ఉండాలని, తద్వారా ప్లాస్టిక్ పారవేసే అలవాట్లలో మార్పు తీసుకురావాలని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. బిస్లేరీ సంస్థ తమ వంతు బాధ్యతగా ప్రాంగణంలోని విద్యార్థులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది హౌస్ కీపింగ్ సిబ్బందికి ప్లాస్టిక్ నిర్వహణపై తగిన శిక్షణను అందిస్తుంది. అలాగే సేకరించిన ప్లాస్టిక్ మొత్తాన్ని తమ అధీకృత రీసైక్లింగ్ భాగస్వాముల ద్వారా నేరుగా రీసైక్లింగ్ కేంద్రాలకు చేరేలా చూస్తుంది. సేకరించిన ప్లాస్టిక్ వివరాలను, వాటిపై సర్టిఫికెట్లను యూనివర్సిటీకి అందజేస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా క్యాంపస్‌లో పర్యావరణ పరిరక్షణకు, స్థిరమైన వ్యర్థాల నిర్వహణకు బలమైన పునాది పడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కే గణేష్ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. జె. చీనా నాయక్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్. డి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ మరియు డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ విజయ మరియు డాక్టర్ జి సతీష్ పాల్గొన్నారు.


# జవహర్ నగర్ ప్రజల ప్రాణాలను బలిగొంటున్న డంపింగ్ యాడ్ చెత్త లారీలు



## చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పోరాటం చేసి ఆర్థిక సాయం ఇప్పించిన బిజెపి నాయకులు..

## ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన స్పందిచని అధికారులు..





**అక్షర విజేత, మేడ్చల్ జవహర్ నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధి లోని బాలాజీ నగర్ ప్రధాని రహదారి గుండా జిహెచ్ఎంసి చెత్త లారీలు రానివ్వనని బిజెపి నాయకులకు హామీ ఇచ్చిన రాంకీ సంస్థ అధికారి శ్రీనివాస్. జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై ఇటువైపు జిహెచ్ఎంసి చెత్త లారీలు రావద్దు అని చెప్పినా కూడా వినకుండా రావడంతో నిన్న రాత్రి ఒక వ్యక్తి దుర్మరణం చెందడం జరిగింది. మరియు ఈరోజు కూడా చెన్నాపురంలో ఒక వ్యక్తిని జిహెచ్ఎంసి చెత్త లారీ ఢీకొట్టడంతో కాలు కోల్పోవాల్సి వచ్చింది.చనిపోయిన వ్యక్తి కుటుంబానికి డాంపింగ్ యాజమానితో పోరాటం చేసి ఈరోజు వారికి ఆర్థిక సహాయం చేయించడం జరిగింది బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు, మరియు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో అలాగే జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ కి ఎన్నోసార్లు కంప్లైంట్ చేసినా కూడా వారి నిర్లక్ష్యమే ఈరోజు ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి స్పందించకపోతే ముందు ముందు జరిగే ప్రజా ఆగ్రహానికి అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని బిజెపి పార్టీ ద్వారా జవహర్ నగర్ ప్రజల పక్షాన హెచ్చరిస్తున్నాం.ఈకార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, మేడ్చల్ జిల్లా రూరల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు దశరథ్, జవహర్ నగర్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఫారూఖ్, మల్కారం రమేష్ పీవీఎం,జవహర్ నగర్ మాజీ ఉపాధ్యక్షులు శివ కేశవ్, మాజీ బీజేవైఎం నాయకులు రామ్ నాయక్, బనర్జీ సూర్య వెంకట్,బిజెపి పశ్చిమ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మ యాదగిరి నేత, దళిత మోచ నాయకులు మందుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.

# అంతరించిపోతున్న సంచార జాతిని ప్రభుత్వం గుర్తించాలని పోరాటం

### తెలంగాణ కొలుపుల వాండ్ల(కొమ్ముల వాండ్ల) సంఘం.




**అక్షర విజేత ఖమ్మం :–** కొలుపుల వాండ్ల మైన మేము కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ వారు మాకు సానుకూలంగా స్పందించారు. మా తాతలు తండ్రుల తరతరాల నుండి కొలుపుల వాళ్ళమైన మేము కొమ్ములువాండ్ల గా పిలవబడుతూ ఆచార సంప్రదాయాలలో కొమ్ములు తిత్తి,గజ్జలు మొదలగుపరికరాలతో గ్రామ దేవతల జాతర సంబరాలతో ఆచార సంప్రదాయ క్రతువులు చేస్తూ అనేక దేవతల చరిత్ర కథలను కథలు గా చెప్పుతో మరియు యాదవ కులస్తుల దినకర్మలలో ఆచార క్రతువులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాము. మా ముందు తరం వారు నిరక్షరాసులు అనాగరికలు మా వారు యాచక సంచారవృత్తిని నిర్వహిస్తూ జీవించేవారు వీరికి చట్టం పట్ల అవగాహన లేకపోవుట వలన మేము ఎస్సి కులాలతో నివసించడం వలన మాకు ఎస్సీ మాదిగ కుల పత్రము జారీ చేసి ఉన్నారు దీనివలన కొలుపులవాండ్ల (కొమ్ములవాండ్ల) కులం అంతరించిపోతుంది కావున మా అస్తిత్వం మా కులవృత్తి కళాకారుల వృత్తులు అంతరించిపోకుండా మా కులం వారికి కలెక్టర్ వారు పరిశీలన చేసి కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించగలరని మనవి చేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సి 59 కులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణ రామారావు కొలుపులవాండ్ల సంఘం నుండి పట్టా వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు పెనుబల్లి కల్లూరు కల్లూరు నుండి వేల్పుల వెంకటేశ్వరరావు గోపి , చింతకాని మండలం నుండి ఆకారపు మైసయ్య రాజేష్ రఘునాథపాలెం మండలం నుండి జంగిపల్లి జ్యోతి ఆకారపు కోటేశ్వరరావు ఖమ్మం నుండి కొర్లపాటి వీర రాఘవులు ఆకారపు వెంకటేశ్వర్లు పట్టఉమా, సునీత మరియు కొలుపులవాండ్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి





### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో

### పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:–** విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్నివర్గాలప్రజలుచదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,



ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి,రచయిత అందెశ్రీకి తుది వీడ్కోలు






### అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన సీఎం రేవంత్ రెడ్డి..

### అందెశ్రీకి పూలమాల వేసి నివాళులర్పించిన తోటకూర వజ్రష్ యాదవ్..

### ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కారాలు..

### ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ ఆకస్మికంగా మృతి చెందడంతో శోకసంద్రంలో సాహితీ ప్రపంచం..

**అక్షర విజేత,మేడ్చల్ ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్సీ నగర్లో ఉన్న ఆయన నివాసానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు తో కలిసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ వెళ్లి అందెశ్రీ పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.తదుపరి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి శ్రీ దుదిల్ల శ్రీధర్ బాబు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , అందెశ్రీ కుటుంబ సభ్యులకుమంత్రివర్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అందెశ్రీ మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచించిన అందెశ్రీ సాహితీ లోకానికి,తెలంగాణ ఉద్యమానికి అప్రతిహతమైన సేవలు అందించారు.ఆయన రచన తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యజీవిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.స్వీయ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ముఖ్యమంత్రి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర గీతానికి కొత్త స్వరరూపం



ఇవ్వాలనే ఆలోచనలో అందెశ్రీ తో అనేక చర్చలు జరిపాను.ఆయనలోని తెలంగాణ ఆత్మ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.తెలంగాణ సాహితీ లోకంలో ఒక శిఖరం కూలిందని విచారం వ్యక్తం చేస్తూ,ముఖ్యమంత్రి భగవంతుడిని అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# ఘనంగా యువజన ఉత్సవాలు








### జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి.

**అక్షర విజేత ఖమ్మం:** జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. 29 వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను 850 మంది యువ కళాకారులతో జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలను విజయవంతంగా నిర్వహించినట్లు యువజన, క్రీడల అధికారి అన్నారు. స్వామీ వివేకానంద చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. జానపద నృత్యం గ్రూప్ ఫోక్ డ్యాన్స్, జానపద గేయాలు గ్రూప్ ఫోక్ సాంగ్, వ్యాస రచన, పోస్టర్ తయారీ, వక్తృత్వ పోటీలు, కవిత్వం, ఇన్నోవేషన్ మొదలగు అంశాలలో ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్, న్యాయ నిర్ణేతలు విచ్చేసిన జాన్, మాలతీ నాయుడు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ లెక్చరర్లు కే. రవికుమార్, ఐ. కిరణ్ కుమార్, కే. మధు, బి. శ్రీనివాస్, జి. వీరన్న, యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉమాశంకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వద్దిగల్ల బాబు ను పరామర్శించిన బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–** శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న బి.ఎస్.పి సీనియర్ నాయకులు వద్దిగల్ల బాబుని పరామర్శించడానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరులోని వారి స్వగృహానికి బిఎస్పీ పార్టీ రాష్ట అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ వచ్చి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండెల ధర్మేంధర్, గ్యార జగన్, పల్లాటి రాములు, దొడ్డి శ్రీనివాస్, కంబాల పల్లి శాంత, వంగాల కృష్ణ ప్రసాద్, మున్సిపాలిటీ నాయకులు పట్నం రమేష్ కురుమ, లపంగి రాజు, రంజిత్ కుమార్, రవి కుమార్, శీలం అంగద్ కుమార్, భూతం రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్ల పోలీసులు వాహనాల తనిఖీలు




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–** రాచకొండ సీపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీసులు ఆదిభట్ల ప్రధాన కూడలిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్పెక్టర్ బి.రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ ముమ్మరంగా చేశారు. అనుమానితులను ప్రశ్నించి, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఎస్.వెంకటేష్, డి.వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలవివాహ రహిత జిల్లాగా కృషి చేయాలి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమమును వనపర్తి జిల్లా పానుగల్ మండల కేంద్రంలో కేజీవీబీలో నిర్వహించారు సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి కే. సుధారాణి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాలవివాహ రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత, అబ్బాయికి 21 సంవత్సరం తర్వాత వివాహాలు చేసుకోవాలన్నారు. ఒకవేళ అలా కాని పక్షంలో ముందుగా తల్లిదండ్రులు గాని, మిగతా ఎవరైనా చేయాలని ప్రోత్సహించిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని ,ఆడపిల్లలు బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా తొందరగా గర్భం దాల్చడం, రక్తహీనత, కుటుంబ వివరాల నిర్వహణ సక్రమంగా చూసుకోకపోవడం, ఆర్థికంగా వెనుకబాటుతనం, ఇవన్నీ సమస్యలు కూడా బాలవివాహాల వల్ల జరుగుతాయని వీటిని అధిగమించుకోవాలంటే ప్రతి ఒక్కరు కూడా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని , మీ తల్లిదండ్రులు పడిన కష్టాన్ని వృధా కాకుండా చూసుకోవాలని జిల్లా సంక్షేమాధి కే సుధారాణి తెలిపారు. దానితోపాటు సేఫ్ టచ్ అన్సేఫ్ టచ్ బాలల న్యాయ చట్టం ఫోక్సా ఆక్ట్ 2012 వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు , కౌన్సిలర్ స్వరూప గారు, జెండర్ స్పెషలిస్ట్ సలోమి , ఆర్డీఎస్టీ మెంబర్ రాజశేఖర్, కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందజేత



**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కెనాల్ మెడిగుడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ సామాజిక సేవకుడు కౌటిక శ్రీనివాస్ అందజేశారు. విద్యార్థులకు దెబ్బలు తగిలినపుడు ప్రథమ చికిత్స అందించడానికి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఇవ్వడం జరిగింది.బడి కోసం నా వంతు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు చిలక సతీష్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ అవతరణ దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా రేవల్లి ఎస్ఐ రజిత



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ఉన్నటువంటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు అంతా కలిసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క 107 వ అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేవల్లి మండల ఎస్సై రజిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్యాంకు సిబ్బందికి కస్టమర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ షేక్ నూర్ భాష అలాగే బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవా ట్రిప్ మొదలైంది

నవంబర్ 14న థియేటర్స్‌లో కలుద్దాం!






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ కొత్త కాన్సెప్ట్‌లు, ఒరిజినల్ స్టోరీలతో వచ్చిన సినిమాలకు ఎప్పుడూ బ్రహ్మరథం పడుతుంటారు. అటువంటి సినిమాలను అందించే ఇండిపెండెంట్ ఫిల్మ్ మేకర్స్ రోహిత్ మరియు క్యాంప్ శశి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వీరు దర్శకత్వం వహించిన తాజా ఇండిపెండెంట్ సినిమా గోపి గాళ్ల గోవా ట్రిప్. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకులు రోహిత్ %ః% శశి మాట్లాడుతూ ఈ సినిమాకు ముగ్గురు ప్రొడ్యూసర్లు కలిసి రూపకల్పన చేశారు, ఐడియా చెప్పిన 15 రోజుల్లోనే షూటింగ్ ప్రారంభమైంది, గద్వాల్ జిల్లా లోని ఒక రిమోట్ విలేజ్‌లో షూటింగ్ మొదలుపెట్టి, హైవే మీదుగా గోవా వరకు ట్రావెల్ చేస్తూ షూట్ చేశాం. ఎక్కడా పర్మిషన్ లేకుండా, 90% అవుట్‌డోర్‌లో షూటింగ్ జరిగిందని అన్నారు. ఇది ఒక రూట్ ఫిల్మ్, ఒక మెమొరబుల్ జర్నీ, ఈ సినిమా ఒక 'చిల్డ్ బీర్' లాంటిది ు ఫ్రెష్‌గా, ఫన్‌గా ఉంటుంది. మీడియా, ప్రేక్షకులు ఈ ప్రయత్నాన్ని సపోర్ట్ చేయాలని చెప్పారు. అనంతరం పుష్ప ఫేమ్ జగదీష్ మాట్లాడుతూ రోహిత్ మరియు శశి దర్శకత్వం వహించిన 'నిరుద్యోగ నటులు' వెబ్ సిరీస్ నాకు మంచి గుర్తింపు తెచ్చింది, ఆ తర్వాత పుష్ప సినిమా నా కెరీర్‌లో మైలురాయిగా మారింది, ఈ సినిమాలో భాగమవడం ఆనందంగా ఉంది, నవంబర్ 14న విడుదల కానున్న 'గోపి గాళ్ల గోవా ట్రిప్' తప్పకుండా చూడండని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ రవి నిడిమర్తి, నిర్మాత మరియు నటుడు సాయి కుమార్, రాజు శివరాత్రి, అజిత్ మోహన్, పవన్ రమేష్ తదితరులు హాజరయ్యారు.

**సినిమా వివరాలు**

'గోపి గాళ్ల గోవా ట్రిప్' సినిమాను రాస్తా ఫిల్మ్స్, ఔరాఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంయుక్తంగా నిర్మించాయి. ఈ సినిమాలో అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయి కుమార్, పవన్ రమేష్, మోనిక బుసం తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి కుమార్, సీతారామరాజు, రమణా రెడ్డి నిర్మాణంలో, రోహిత్ %ః% శశి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 14న విడుదల కానుంది.

## నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో బాంబు స్క్వాడ్ తనిఖీలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. సోమవారం రాత్రి దేశ రాజధానిలో బాంబుపేలుళ్ళ ఘటన నేపథ్యంలో రైల్వేశాఖ ఆదేశాలతో నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. మంగళవారం సికింద్రాబాద్ రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయిరెడ్డి బాంబు స్క్వాడ్ టీంలతో సోదాలు చేశారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ లోని పార్సిల్ కార్యాలయం, వెయిటింగ్ హాల్, ట్రాక్స్ పోర్చు సామాగ్రి, పార్కింగ్ ప్రాంతంలో తనిఖీలు చేశారు.

## దేశంలో ఉగ్రదాడులను సహించేది లేదు భాజపా నేత అపురూప రజనీష్





**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేతృత్వంలో దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన బాంబ్ పేలుడు లో మరణించిన వారికి నివాళులు మరియు ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 13 సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న మళ్లీ ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు ఇట్టి చర్యను సహించేది లేదని ఖండించారు ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మరియు జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొనడం ఉగ్రవాదుల పిరికి చర్య దేశం లో ఎక్కడ ఉగ్రవాదుల జాడ దొరికిన, ఎవన్నా ఉగ్ర చర్య జరిగిన మన తెలంగాణ సంబంధం వుంటుంది కాబట్టి ఇప్పటికైనా ఉగ్ర కదలికల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని నిన్నటి రోజు దొరికిన ఉగ్రవాదులు ఉన్నత విద్య చదివిన వారు అయ్యి కూడా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నారు ప్రతి ముస్లిం ఉగ్రవాది కాకపోయినా దొరికిన ప్రతి ఉగ్రవాది ముస్లిం గా ఉండడం విచ్చరానికి గురిచేస్తుంది ఇప్పటికీ మన నగరంలో ఇతర రాష్ట్రాల దేశాల నుంచి అనేక వేల మంది వచ్చి ఇక్కడే ఉంటున్నారు వీరి పై పోలీస్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అక్రమంగా వచ్చినవారిని వెళ్లగొట్టాలని, రాత్రుల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని మన దగ్గర ఎలాంటి సంఘటన జరగక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,ఉపాధ్యక్షులు రఘునారెడ్డి ఎరుకల,కనుకుంట్ల రంజిత్,జిల్లా కార్యదర్శి గడల కుమార్,కందుకూరి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,కిషన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు,సోషల్ మీడియా కన్వీనర్ సోమిల రతన్,మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్,వొల్లేటి రాఘవాచారి,ఉపాధ్యక్షులు మామిడాల సతీష్,మండల కార్యదర్శులు గాదె భిక్షపతి,గజ్జెల ప్రవీణ్ నాయకులు మడిపెల్లి నాగరాజు,అరికెల రవి,గోగికర్ క్రాంతి,అల్లి అజయ్,ప్రభాకర్,బ్రహ్మం,రవిరాం, గుడికందుల జగన్,వంగరి ప్రదీప్,సురేందర్ ,కట్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నిందితుడు వద్ద సుమారు 42.5 లీటర్ల మద్యం, ఎలక్ట్రిక్ బైక్ స్వాధీనం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్న కేసు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో నమోదు అయ్యింది. ఎటువంటి అనుమతులు లేకుండా ఓలా ఎలక్ట్రిక్ బైక్ మీద అక్రమంగా మద్యం తరలిస్తున్న మారగోని అశోక్ తండ్రి లేట్ లక్ష్మయ్య 61 సంవత్సరాలు, బిజినెస్, నాదర్గుల్ గ్రామానికి చెందిన వ్యక్తిని ఖచ్చితమైన సమాచారంతో ఆదిభట్ల పోలీసులు, ఎస్ ఓ టి పోలీసులు పట్టుకొని అతని వద్ద నుండి సుమారు 42.5 లీటర్ల వివిధ బ్రాండ్ లకు సంబంధించిన మద్యం, లీడ్లను, మద్యం తరలిస్తున్న ఓలా ఎలక్ట్రిక్ బైక్ ను స్వాధీనం చేసుకొని అతని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆదిభట్ల సీఐ రవికుమార్ తెలిపారు.

# అన్నదానం నుంచి ఆనందం వరకు పావని యాత్ర








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బాల్యం సుఖంగా సాగింది కానీ, జీవితంలో ఒక్కసారిగా ఎదురైన ఒడిదొడుకులు చిన్నారి పావనిని దెబ్బతీశాయి. అయితే ఆ కష్టాలే ఆమెను మరింత దృఢంగా మార్చాయి. చిన్న వయసులోనే తండ్రి విడిచి వెళ్లిపోవడం, తల్లి ఉద్యోగం కోల్పోవడం, కుటుంబ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఆకలి తీరని రోజులు, ఆలయంలో పులిహోర కొనుక్కుని ఆకలి తీర్చుకున్న క్షణాలు ఆమె మనసులో చెరిగిపోని జ్ఞాపకాలయ్యాయి. డాక్టర్ కావాలని కలగన్న పావని, ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించినా ఆర్థిక ఇబ్బందుల వలన మెడికల్ చదువును వదులుకోవాల్సి వచ్చింది. కానీ ఆ కలతో పాటు తన ఆశలు మాత్రం చెదరలేదు. పట్టుదలతో ఎం.ఫార్మసీ పూర్తి చేసి, ప్రస్తుతం సిటీలో ప్రైవేట్ జాబ్ చేస్తూ, తన ఆదాయంలో సగభాగం సమాజసేవకు వెచ్చిస్తోంది. "ఆకలితో ఎవరు పస్తులు ఉండకూడదనే సంకల్పం నాలో బలంగా నాటుకుపోయింది," అని పావని చెబుతుంది. ఈ ఆలోచనతోనే ఆమె స్కై ఫౌండేషన్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా చేరి, ప్రతి వారం అనాథలకు ఆహారం, దుస్తులు, మందులు, దుప్పట్లు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో ఆధార్ కార్డు లేకపోయినా, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అనాథలకు వ్యాక్సిన్ వేయించడంలో ఆమె చూపిన పట్టుదల ప్రశంసనీయం. "ఆడపిల్లలు ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయకూడదు. కష్టాలు ఎంత ఉన్నా పోరాడితే గెలుపు తప్పదు. మనం బతకడం గొప్ప కాదు... ఇతరులను బతికించడం గొప్ప." ు ఓ. పావని, వైస్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్ పట్టుదల, పోరాటం, సేవాగుణం ు ఈ మూడు మాటలతో పావని జీవితం నిర్వచించవచ్చు. జీవితంలో ఎదురైన ప్రతి కష్టం ఆమెకు ఒక పాఠం అయ్యింది. ఇప్పుడు అదే ఆమె ఇతరులకు ఆశాకిరణంగా మారింది.

## కొత్త టెన్నిస్ స్కూటర్ మార్కెట్‌ను ఆడేసుకుంటుందా ఇటాలియన్ బ్రాండ్ ప్రత్యేకతలు ఇవే



ద్విచక్ర వాహనాలకు మన దేశం అతి పెద్ద మార్కెట్ గా మారుతోంది. జనాభాతో పాటు ఆదాయాలు కూడా పెరుగుతుండడంతో కొనుగోలు శక్తి బాగుంది. ఇదే సమయంలో కసిన అవసరంగా మారిన ద్విచక్ర వాహనాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. మన దేశంలోనూ కూడా వాటికే ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. దీంతో రోజుకో మోడల్ మార్కెట్ లోకి విడుదలవుతోంది. ఈ జాబితాలోకి ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో చేరింది. ఈ కంపెనీ తయారు చేసిన వీఎల్‌ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ మన దేశంలో విడుదలైంది. ఈ స్కూటర్ ధర, ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. భారతదేశంలోని ఆటో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నామని ఈ ఏడాది ప్రారంభంలో ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వెలోసిఫెరో (వీఎల్‌ఎఫ్) ప్రకటించింది. దానికి అనుగుణంగానే వీఎల్‌ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ధర రూ.1.29 లక్షలు (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ఉన్న ప్లాంట్ లో ఈ స్కూటర్ ను తయారు చేస్తున్నారు. కేవడబ్ల్యు వెలోస్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ తో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంది. టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారు నుంచి 157 గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. దీనిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. దీన్ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 130 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. 720 వ్యాట్ చార్జర్ ను ఉపయోగించి కేవలం మూడు గంటల్లోనే బ్యాటరీని పంద శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. వీఎల్‌ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రత్యేకతల విషయానికి వస్తే ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సెటప్ పై అధిక స్టీల్ ఫ్రేమ్ ను ఏర్పాటు చేశారు. ముందు, దొరుకుతుంది. అంతర్జాతీయ మార్కెట్ లోకి 4000డబ్ల్యూ వేరియంట్ ను తీసుకువెళ్లారు.

# ఇది లేకపోతే రోజు గడవదు
# ఈ వ్యాపారంతో నష్టం అనేదే ఉండదు



ప్రస్తుతం వ్యవసాయంపై మక్కువ పెరుగుతోంది. ముఖ్యంగా యువత వినూత్న పద్దతుల్లో వ్యవసాయం చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం డిమాండ్ ఉండే అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఈ రోజు తెలుసుకుందాం... ఏ వ్యాపారం చేయాలన్నా ముందుగా వచ్చే అనుమానం వ్యాపారం బాగా నడుస్తుందా లేదా అనే. అయితే ప్రతిరోజు అవసరమయ్యే వస్తువులను వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు పొందొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో కొత్తిమీర ఒకటి. మార్కెట్లో ఎన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసినా చివరలో కొత్తిమీర లేనిది తిరిగిరాము. ఇలాంటి కొత్తిమీరను పెంచడం ద్వారా ఊహకందని లాభాలు ఆర్జించవచ్చని చెబుతుంటారు. కొత్తిమీర సాగుకు పెద్దగా స్థలం, పెట్టుబడి కూడా అవసరం లేదు. మార్కెట్లో నిత్యం డిమాండ్ ఉండే కొత్తిమీర సాగుతో చాలా మంది రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇంతకీ కొత్తిమీర సాగు చేయడానికి ఎంత పెట్టుబడి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఎకరా స్థలంలో కొత్తిమీర సాగు చేయడానికి కేవలం రూ. 15 నుంచి రూ. 20 వేలు మాత్రమే అవుతోంది. ఒక ఎకరాలో పండిన కొత్తిమీరను విక్రయించడం ద్వారా సుమారు రూ. 50 నుంచి రూ. 60 వేల వరకు లాభాలు ఆర్జించవచ్చు. ఈ లెక్క చూసుకుంటే ఎకరానికి సుమారు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు లాభం పొందొచ్చన్నమాట. ఇక కొత్తమీర సాగును అక్టోబర్ నెలలో ప్రారంభిస్తే మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఎకరంన్నర పొలంలో 15 నుంచి 20 కిలోల విత్తనాలు వసుకోవచ్చు. ఇక నీరు కూడా తక్కువే అవసరపడుతుంది. డ్రిప్ ద్వారా నీటిని అందించొచ్చు ఉంటుంది. సాధారణంగా కొత్తిమీర పంట రెండున్నర నుంచి మూడు నెలల్లో చేతికి వస్తుంది. కానీ రైతులు దాని పచ్చి ఆకులను విత్తిన ఒక నెల తర్వాత విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. ఖాళీ స్థలం ఉండి మంచి నీటి సదుపాయం ఉంటే కొత్తిమీర బెస్ట్ వ్యాపారంగా భావించాలి. కొత్తిమీరను మార్కెట్లో హోల్ సేల్‌లో విక్రయించుకోవడం వల్ల మంచి లాభాలు ఆర్జించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఒక్క కొత్తిమీర కట్ట రూ. 5 పలికిన సందర్భాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా సమ్మర్ నాటికి పంట చేతికొచ్చేలా ప్లాన్ చేసుకుంటే లక్షల ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

# బంగారం ధర రూ.64 వేలకు
# పడిపోనుందా ధరలు ఎప్పుడు తగ్గుతాయి



గత మూడు నాలుగు రోజులుగా బంగారం ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. అప్పటి నుండి, బంగారం ఆస్తులలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు చాలా ప్రయోజనాలను పొందారు. అయితే ఇన్వెస్టర్ల బంపర్ ఎర్నింగ్స్ చూసి మీరు బంగారాన్ని ఇన్వెస్ట్ చేయాలని లేదా కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ సొల్యూషన్స్ యూనిట్ అయిన నివేదిక ప్రకారం.. బంగారంపై పెట్టుబడి పెట్టే వ్యక్తులుముందుకు వెళ్లడం కష్టంమే. నివేదిక ప్రకారం, వచ్చే ఏడాది అంటే 2025లో బంగారం ధర భారీగా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. బంగారం ధర ప్రస్తుత స్థాయి కంటే 15 శాతం తగ్గవచ్చు. ఇదే జరిగితే వచ్చే ఏడాది దేశీయ మార్కెట్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.64,000 స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొంది. వచ్చే ఏడాది బంగారం తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దీని తర్వాత కూడా, వచ్చే ఏడాది బంగారం ధరలో పెద్ద హెచ్చుతగ్గులు ఉండవచ్చు. వడ్డీరేట్లలో కోత, అమెరికా ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల, డాలర్ బలపడటం ఇందుకు ప్రధాన కారణాలు.

**ఏజెన్సీ అంచనాలు ఖచ్చితమైనవి...**

బంగారం ధరకు సంబంధించి అంచనాలు చాలా వరకు ఖచ్చితమైనవని గమనించాలి. %టీవీ×% 2024 సంవత్సరానికి బంగారం ధర ఔన్సుకు 2,375 వద్ద దాని ముగుపటి అంచనాను కొనసాగించింది. సంవత్సరానికి బంగారం సగటు ధర ఔన్సుకు %ు%2,352 వద్ద ఉంది. అయితే, ట్రంప్ విజయం తర్వాత బంగారం ధరలో భారీ పతనం కనిపించింది. ఈ కాలంలో పెట్టుబడిదారులు బంగారం నుండి డబ్బును ఉపసంహరించుకున్నారు. ఇతర ఎంపికలలో పెట్టుబడి పెట్టారు. 2025 మొదటి త్రైమాసికంలో జనవరి మార్చి మధ్య బంగారం ధర డాలర్కు 2,200 నుండి 2,600 మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 2,600 డాలర్లుగా ఉంది. ప్రస్తుతం బంగారం దిగుమతిపై 6 శాతం సుంకం విధిస్తున్నారు. బీఎంఐ అంచనా ప్రకారం, గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధర %ు%2,200 కంటే తక్కువగా ఉంటే, అది ప్రస్తుత రేటు కంటే దాదాపు 15 శాతం తక్కువగా ఉంటుంది. ధరను పరిశీలిస్తే దేశీయ మార్కెట్‌లో దీని ధర రూ.64,200 వరకు రావచ్చని నివేదిక ద్వారా తెలుస్తోంది. బంగారం ధరకు సంబంధించి కామా జ్యువెలరీ ఎండి కొలిన్ షా మనీ9 లైవ్‌తో మాట్లాడుతూ.. ప్రపంచ, దేశీయ మార్కెట్లలో బంగారం ధరలో కరెక్షన్ కనిపించిందని చెప్పారు. గ్లోబల్ మార్కెట్లో అత్యధికంగా ఉన్న బంగారం ధరలు 6 శాతానికి పైగా తగ్గాయని, దేశీయ మార్కెట్లలో 3.7 శాతానికి పైగా తగ్గాయని షా చెప్పారు. భారత్‌లో బంగారం కొనేందుకు ఇదో పెద్ద అవకాశం. ముఖ్యంగా భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ అయిన ప్రస్తుత కాలంలో దీన్ని కొనుగోలు చేయవచ్చని అన్నారు.

# వానలో తడిసిన కవితాక్షరాలు

"మనమంటే 32, 24, 35 కొలతలమైన చోట.. మొటిమలు మొలవడం, జుట్టు రాలడం, నడుం సన్నగా లేకపోవడమే మన నిరంతరాందోళనలైన చోట.. ఎంత హింసని




అనుభవిస్తున్నామో కదా!"

ఈ హింసను స్త్రీలే అనుభవించారా విమల రాసిన ఈ నాలుగు లైన్లు చదివిన తర్వాత 'వీరిని ఇలా చూస్తున్నామా' అని కొందరు పురుషులు కూడా ఎంత హింసని అనుభవించారో. అలాం టి వారిలో నేనూ ఒకడిని. మూడు దశాబ్దాల కిందట విమల రాసిన ఈ పద్యం చదివిన తర్వాత 'నవ్వినా నడిచినా మాట్లాడినా కూర్చున్నా ఒక కృత్రిమ సౌందర్యం కోసం వెంపర్లాడుతూ' ఇదిగో అలాంటి సమయంలోనే, ఆ యుక్త వయసులోనే ఈ విమల కవిత్వం చదివి వొళ్లు దగ్గర పెట్టుకొని బతకాలని అర్థమైంది. విమల అంటే భక్తి కలిగింది. భయమూ ప్రారంభమైంది. వెరసి విమలని చూస్తే భయ భక్తులతో మెలగాలని జ్ఞానోదయమైంది. ఈమె రాసిన అడవి ఉప్పొంగిన రాత్రి సంకలనంలో పద్యాలు చదివిన తర్వాత ఈ సువిశాల భారతదేశంలో మరో వారం, లేదూ మరో రెండు నెలలు, పోనీ ఇంకొంచెం ఎక్కువనుకుంటే ఓ సంవత్సరంలోగా విప్లవం వచ్చేస్తుందని నిర్ణయించుకొని ఆ మత్తులో 'విప్లవం వర్ధిల్లాలి' అంటూ గోడల మీద నినాదాలమైపోయాం. వచ్చేసేదేమో విప్లవం కానీ ఆగింది. అనేకానేక కారణాల వల్ల. ఈ కారణాల వెతుకులాటలో మూడు దశాబ్దాలు గడిచిపోయాయి. ఈ మధ్యకాలంలో ఎన్ని సంఘర్షణలు, ఎన్ని ఉద్యమాలు, ఎన్ని పోరాటాలు. కొన్ని విజయాలూ దక్కాయి తెలంగాణ రాష్ట్ర సాధన రూపంలో. ఇందులో విమల పాత్ర ఉందా సాంస్కృతికంగా అనేకానేక మంది పోషించిన పాత్రల్లాగే కవయిత్రిగా కూడా విమల పాత్ర ఉంది. ఇందులో నాకైతే సందేహం లేదు. ఇదంతా గతం. గతం గతః అని అనుకోవడానికి ఇదేమైనా ఇరువురి మధ్య తండ్లాటనా. కాదు కదా అందుకే ఆ గతానికి నేటి స్వగతాన్ని జతచేసి వగరు జ్ఞాపకాల నవ్వు ఇలా ఉంటుందని చూపిస్తున్నారు విమల. అవునూ నాలుగు దశాబ్దాలుగా సాహిత్యమై అందునా కవిత్వమై మానవ జీవితాలను దేదీప్యమానంగా వెలిగించిన వెలిగించాలనుకున్న విమల జ్ఞాపకాల నవ్వు తెరవగానే ఇంతకీ కవిత్వం అంటే ఏమిటీ? అనే ప్రశ్నించడం ఆశ్చర్యం వేస్తుంది. నేడు వస్తున్న కుక్కర్ కవిత్వం కాదు విమల రాసిన కవిత్వం. మూడు విజిల్స్ రాగానే కాగితాలను కరాబు చేసే కవిత్వం కాదు కదా విమల రాసిన కవిత్వం. ప్రశ్నించిన వెంటనే జవా బు కూడా ఆమే చెప్పారు తన మూడో జ్ఞాపక నవ్వులో. వాన కురిసిన సాయంత్రాల్లో ఎలా ఉంటుందో కవిత్వీకరించారు.

**"వాన కురిసిన సాయంత్రాలు**
**పరమ కోలాహలంగా ఉంటాయి**
**బడి గంట మోగంగానే పిల్లలు**
**వాన చినుకుల్ని ఒడిలో నింపుకొని**
**నీళ్లలో కాగితం పడవల్ని వదులుతూ**
**తూనీగల్లా ఇళ్లకేసి పరిగెడతారు'**

ఇక్కడివరకూ ఓ సీన్ తప్ప కవిత్వం పెద్దగా కనిపించదు. ఈ తర్వాత ప్రారంభమవుతుంది విమల చిక్కని కవిత్వం అది ఇలా ఉంటుంది 'తడిసిపోవడం గురించి/ భయం లేని వాళ్లు వాళ్లొక్కరేనేమో' అని ముగుస్తుంది ఈ స్టాంజా. ఇది చదివాక అప్రయత్నంగా వొళ్లు తుడుకోవాలనుకుంటాం. అలా అనుకోవడమే కవిత్వం. ఇది చదివిన తర్వాత డిగ్రీ చదువుతున్న నా కూతురికి ఈ పద్యం వినిపించాను. ఏంటో చిరాగ్గా పెద్దదాన్ని అయిపోతున్నాను అంది. బహుశా ఇది చదివిన, చదువుతున్న పెద్ద వాళ్లందరికీ ఇలాగే అనిపించి ఉంటుంది. అలా అనిపించడమే కదా కవిత్వమం టే. సౌందర్యాత్మక హింస, వంటిల్లు, అడవి వంటి కవిత్వం రాసిన విమల ఇలా పరవశంతో ప్రకృతి కవిత్వం రాయడం ఆమె కవిత్వాభిమానులకు ఓ పండుగ. కవులు, రచయితలకు ఏదో ఒక ముద్ర వేయడం, వారిని ఆ చూపుతోనే చూసేలా చేయడం బహుశా తెలుగు సాహిత్యంలో మాత్రమే సాధ్యం. అలాంటివారికి ఈ జ్ఞాపకాల నవ్వు కవిత్వం కాసింత ఏడుపు మిగులుస్తుంది. ఫెమినిస్టు అని, విప్లవవాది అని విమలను ఓ గాటిన కట్టడానికి ప్రయత్నించినవారికి ఓ వెటకారపు నవ్వుతో సమాధానం చెప్పారనిపించింది ఆమె కవిత్వం చదివితే. 'జీవించేందుకు ప్రయత్నిస్తున్న ఆడమనిషి ప్రతి ఉదయం మేల్కొనగానే తానింకా జీవించే ఉన్నట్టుగా కనుగొంటుంది' ఇందులో ఏ ఇజం ఉంది.. ఏ విప్లవం ఉంది.. ఇందులో ఏముందంటే ఓ కవిత్వం ఉంది.. ఓ జీవిక ఉంది.. ఓ ఆవేద న ఉంది. ఈ పద్యంలోనే 'జీవితానికి తానింకా జీవించే ఉన్నానని/చెప్పేందుకు అప్పుడామె నవ్వుతుంది కన్నీళ్లతో' అం టారు. ఇదీ అసలు సిసలు కవిత్వం. కన్నీళ్లతో నవ్వడం ప్రతి రోజూ అందరికీ ఎరుకలోనే ఉంటుంది. అనుభవంలోనూ ఉంటుంది. కానీ, దాన్ని కవిత్వీకరించడమే సాహిత్య సృజన అవు తుంది. విమల ఆ పనే చేశారు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్నే, తాను అనుభవించిన ప్రపంచాన్నే, అనుభవించని ప్రపంచాన్నే, దారి తప్పిపోయిన ప్రపంచాన్నే కవిత్వం చేశారు. అందుకే విమల అందరిలాంటి కవయిత్రిగా కాదు. ఏ తరం వారైనా ఆమె ఎదురుకాగానే చేతులతో కాదు, మనసుతో నమస్కరించేంతగా ఎదిగారు.

# అసలైన చరిత్రే చరితార్థం



హెన్రీ వైట్ హెడ్ రాసిన 'విలేజ్ గాడ్స్ ఆఫ్ సౌత్ ఇండియా' గ్రంథాన్ని 'దక్షిణ భారతదేశంలో గ్రామ దేవతలు'గా, థామస్ పెయిన్ రాసిన 'లిబర్టీ' గ్రంథాన్ని 'స్వేచ్ఛ'గా, సిగ్మండ్ ఫ్రాయిడ్ రాసిన 'ఫ్యూచర్ ఆఫ్ ఆన్ ఇల్యూషన్' గ్రంథాన్ని 'ఒకానొక భ్రమ భవిష్యత్-మతంపై మనో విశ్లేషణాత్మక పరిశోధన'గా తెలుగులోకి అనువదించారు ఈ 'చరితార్థం' పుస్తక రచయిత ఆనందేశి నాగరాజు. వైజ్ఞానిక దృక్పథాన్నీ, ప్రశ్నించేతత్వాన్నీ పెంపొందించే 'ఆధునిక విజ్ఞాన శాస్త్రం-తాత్విక అంతరార్థాలు' గ్రంథాన్ని రాశారు. విజ్ఞానశాస్త్రం, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై పలు పత్రికల్లో వ్యాసాలు రాశారు. 'నమస్తే తెలంగాణ' పత్రికలో అచ్చయిన కొన్ని వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. చరిత్ర అంటే గతంలో ఏం జరిగి ఉంటుందో అని ఊహించుకున్నది కాదు. గతంలో వాస్తవంగా ఏం జరిగిందో వైజ్ఞానికంగా నిర్ధారించుకున్నదే అసలైన చరిత్ర. దానికి అనవసర గొప్పలు, లేని లొసుగులు ఆపాదిస్తూ తమ సైద్ధాంతిక చత్వారాన్ని అంటగట్టడం తప్పు. సింధూ నాగరికత మూలాలనూ, అనాగరికులకూ, నేటి వివిధ కులాల, తెగల మధ్య జన్యు సంబంధాల గురించి ఆధునిక వైజ్ఞానిక పరిశోధనలు ఏం చెప్తున్నాయి? ప్రాచీన భారతదేశంలో మతానికీ, రాజ్యానికీ, నైతికతకూ, పరిపాలనకు, పర్యావరణానికి గల సంబంధాలను, అప్పటి కులవ్యవస్థనూ, సమాజంలో స్త్రీల స్థానాన్ని, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను కౌటిల్యుని అర్థశాస్త్రం, బౌద్ధ జాతక కథలు ఎలా వివరిస్తున్నాయి? ఆదివాసీ ఆరాధన పద్ధతులు, బౌద్ధుల, హిందువుల మతాచారాలు పూరీ జగన్నాథ్‌లో సమ్మేళనం చెంది బుద్ధుడు.. విష్ణువు 9వ అవతారంగా ఎలా మారాడు? నిజాం వ్యతిరేక తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత భారత్‌లో తెలంగాణ కలవడం విలీనమా? విద్రోహమా? రాచరిక, మతతత్వం నుంచి విమోచనమా? కశ్మీర్ సుదీర్ఘ, సుసంపన్నమైన సాంస్కృతిక, సామాజిక చరిత్ర 'కశ్మీరీయత్' అంటే ఏం చెప్తుంది? ప్రాచీన వేదాలు, పురాణేతిహాసాలలో, ఆధునిక హిందూ తాత్వికులు దయానంద సరస్వతి, వివేకానందుడు, జాతీయ నాయకులైన గాంధీ, అంబేద్కర్ వరకు, పాశ్చాత్య మేధావులైన కార్ల్ మార్క్స్, మాక్స్ వెబర్ తదితరులు కుల వ్యవస్థపై ఏం చెప్పారో తెలియాలంటే ఈ పుస్తకాన్ని చదవాల్సిందే. మతతత్వం వైరస్ మరో మతతత్వంపై తప్ప స్వతహా బతుకజాలదు. ఒక మతాన్ని బుజ్జగిస్తే, దాన్ని సాకుగా చూపి మరొకటి బలపడుతుంది. మతతత్వం అనేది ఒక విష వలయం. ఒక మతతత్వం ఎక్కువ ప్రమాదకారి, మరొకటి తక్కువ ప్రమాదకారి అనే భావనే అత్యంత ప్రమాదకరం. మెజారిటీ, మైనారిటీ మతత్వాలపై ఉమ్మడి పోరే నిజమైన లౌకికవాద మ్యానిఫెస్టో.

# బీజేపీ విషయంలో వైసీపీ వ్యూహం మారుతుందా ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ



ఎన్నికల ఫలితాల తరువాత బీజేపీ విషయంలో వైసీపీ వెర్షన్ మారుతుందా..? ఏపీలో అధికారాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకున్న నేపథ్యంలో వైసీపీ ఇప్పటికైనా తన పొలిటికల్ స్టాండ్ మార్చుకుంటుందా..? అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ బీజేపీకి వెన్నుదన్నుగా నిలిచింది.. పొత్తు లేకున్నా పొత్తులో ఉన్నట్లే అన్ని బిల్లులకు వెనుక ముందు ఆలోచించకుండా మద్దతు ఇచ్చింది. ఎన్నికల ఫలితాల తరువాత బీజేపీ విషయంలో వైసీపీ వెర్షన్ మారుతుందా..? ఏపీలో అధికారాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకున్న నేపథ్యంలో వైసీపీ ఇప్పటికైనా తన పొలిటికల్ స్టాండ్ మార్చుకుంటుందా..? అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ బీజేపీకి వెన్నుదన్నుగా నిలిచింది.. పొత్తు లేకున్నా పొత్తులో ఉన్నట్లే అన్ని బిల్లులకు వెనుక ముందు ఆలోచించకుండా మద్దతు ఇచ్చింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజకీయాలతో సంబంధం లేదని పరిపాలన పరమైన అంశాల్లో మద్దతు ఇస్తామని జగన్ పదేపదే చెప్తూ వచ్చారు. విశాఖపట్నం వేదికగా జరిగిన బహిరంగ సభలో సైతం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇదే అంశాన్ని స్పష్టంగా ప్రకటించారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్దీ ఏపిలో పరిణామాలు మారిపోవడం.. పొత్తులపై దాదాపు స్పష్టత రావడంతో చివరిగా పొత్తులో మూడు పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) కలిసి కూటమిగా అడుగులు వేశాయి. దీంతో ఏపీలో అనూహ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం కావలసి వచ్చింది. అయితే, శాసనసభలో దాదాపు పట్టు కోల్పోయిన వైసీపీకి అటు పెద్దల సభల్లో మాత్రం ఎక్కడా తన ప్రాభావం తగ్గలేదు. ముఖ్యంగా అటు మండలి ఇటు రాజ్య సభలో తన పట్టును కొనసాగిస్తూ వచ్చింది. అయితే, మండలిలో కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పెద్దల సభలో పోరాటం చేస్తున్న వైసీపీ ఇప్పుడు రాజ్యసభలో ఎలా వ్యవహరిస్తుంది.. అన్నది రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పుడు జరగబోయే పార్లమెంటు సమావేశంలో తమ వానిని బలంగా వినిపిస్తామని స్పష్టం చేస్తోంది.. ప్రధానంగా ఏపీలో నెలకొన్న తాజా పరిణామాలు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంటు వేదికగా ప్రస్తావిస్తామని వైసీపీ స్పష్టం చేసింది. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయిన ఎంపీలకు.. ఇదే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులను పార్లమెంట్లో ప్రస్తావించడంతో పాటుగా రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం, ప్రత్యేక హోదా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ, సోషల్ మీడియా పేరుతో వేధింపులకు దిగిన అంశాలను పార్లమెంటు వేదిక ఎండగడతామని స్పష్టం చేసింది.. ఇక వాటితో పాటుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్ బిల్లుకు సంబంధించిన అంశాన్ని సైతం పార్లమెంట్లో ప్రస్తావిస్తామని.. ఆమోదం తెలిపే ప్రసక్తి లేదని వైసిపి స్పష్టం చేస్తోంది.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలకు సంబంధించిన అంశాలను పార్లమెంట్లో ప్రస్తావించడంతోపాటుగా ఏపీకి సంబంధించిన ప్రయోజనాలే లక్ష్యంగా అడుగులు వేస్తామని ప్రకటించింది. తాజా పరిణామాల నేపథ్యంలో వైసీపీ స్పష్టంగా ఈ అంశాలపైన తమ వాణిని వినిపిస్తామని చెప్తున్నా.. ఏపీలో టీడీపీ తమ ప్రత్యర్థిని భావిస్తున్న వైసీపీ.. బిజెపితో సఖ్యత విషయంలో ఎన్నికల ఫలితాల తర్వాత ఎదురవుతున్న పరిణామాలు ఇబ్బందికరంగానే మారాయి. తాజాగా పార్లమెంటులో ఆయా బిల్లులకు వ్యతిరేకంగా వైసీపీ తమ వాణిని వినిపించినా లేదా ప్రత్యేక హోదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, వక్ఫ్ బిల్లు, సోషల్ మీడియా కేసులు లాంటి అంశాలను ప్రస్తావించినా.. కూడా బిజెపికి వ్యతిరేకంగా గొంతు ఎత్తినట్లే అవుతుంది. కాబట్టి బయట ప్రకటన చేసినట్లు పార్లమెంటు వేదికగా వైసీపీ ఎంపీలు తమ నిరసన గళాన్ని వినిపిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# 'ఏ భయమూ లేనిది వైరాగ్యమే'

"భోగే రోగభయం, కులే చ్యుతిభయం, విత్తేన్నృపాలాద్భయం,
మానే దైన్య భయం, బలే రిపు భయం, రూపే జరాయా భయం,
శాస్త్రే వాద భయం, గుణేఖల భయం, కాయే కృతాన్తాద్భయం,
సర్వం వస్తు భయాన్వితం భువిన్నృణాం, వైరాగ్యమేవాభయం"



భోగాలకు సుఖరోగాలతో భయం, సద్వంశానికి అందలి అనాచారులతో భయం, ధనానికి రాజుతో భయం, అభిమానవంతులకు ఎప్పుడు దైన్య పరిస్థితి దాపురించునోననే భయం, బలానికెపుడూ శత్రుభయం, సుందర రూపానికి వార్ధక్యంతో భయం, శాస్త్ర చర్చలకు లేనిపోని కలహాలు పుడతాయన్న భయం, గుణవంతులకు దుర్జనుల భయం, దేహానికి యముడితో భయం.ఇట్లా ఇలలోని నరులకు అన్ని విషయ వస్తువులూ భయంతో కూడుకున్నవే,ఏ భయం లేనిది వైరాగ్యమే అంటూ కారణాలను సోదాహరణంగా చూపుతూ వైరాగ్యమే మేలైనదని ప్రబోధించే ఈ శ్లోకం భర్తృహరి రచించిన 'వైరాగ్య శతకమ్' లోనిది. సాంసారిక జీవితంలో ఉన్నప్పుడు 'నీతి శతకమ్', 'శృంగార శతకమ్'లను సంతరించిన కవి భర్తృహరి, తాను అమితంగా ప్రేమించిన మూడో భార్య తనను నమ్మకద్రోహం చేయడంతో సన్యాసిగా మారి అడవిదారి పట్టిన తర్వాత ఆ యోగ జీవనంలో ఈ 'వైరాగ్య శతకమ్' రచించాడని చెప్పవచ్చును. 'చూడోత్తంసితచారుచన్ద్రకవికా చంచచ్ఛిఖాభాస్వరో..' (శ్లో 1.) సుందర చంద్రకళికను శిరోభూషణదీపంగా చేసుకొని భాసిస్తూ, అంతరంగ మోహాంధకారాన్ని తొలగిస్తూ యోగుల మనో మందిరాలలో జ్ఞానదీపమై శివుడు విరాజిల్లుతున్నాడని స్తుతిస్తూ భర్తృహరి 'వైరాగ్య శతకమ్' ప్రారంభించాడు. ఇందులో శ్లోకాల భావాల ననుసరించి 'తృష్ణాదూషణము', 'విషయ పరిత్యాగ విడంబనము', 'యచా దైన్య దూషణము', 'భోగాట్కస్థైర్య వర్ణనము', 'కాల మహిమానువర్ణనము', 'యతినృపతి సంవాదము', 'మనస్సంబోధన నియమనము','నిత్యానిత్య వస్తు విచారము','శివార్చనము', 'అవధూత చర్య' అనిపది శీర్షికలున్నాయి. శీర్షికకు పది చొప్పుననూరు శ్లోకాలున్నాయి. 'భ్రాన్తం దేశమనేక దుర్గ విషమం ప్రాప్తం న కించిత్ఫలమ్%ొ%' (శ్లో.2) ఎవరూ పోలేని కొండా కోనల్లోనూ, దేశ ప్రదేశాల్లోనూ తిరుగుతూ సంపన్నుల కడ సేవావృత్తులు చేశాననీ, సిగ్గు విడిచి పరుల ఇళ్ళల్లో కాకి వలె భయపడుతూ మెతుకులు గతికాననీ కానీ తనకు ఏ ప్రయోజనమూ లభించలేదనీ, అయినా ఓ తృష్ణా! తృప్తి పడకుండా ఇంకా విజృంభిస్తూనే ఉంటావు. అంటూ భర్తృహరి తృష్ణా దూషణం చేస్తాడు. 'ఆశానామనదీ మనోరథ జలా, తృష్ణా తరంగాకులా..' (శ్లో.10). కోరికల జలాలూ, తృష్ణాతరంగాలూ, అజ్ఞాన సుడిగుండాలూ గల ఆశ అనే పేరు గల దాటరాని నదిని- స్వచ్ఛ హృదయ యోగీశ్వరులే దాటి ఆవలిగట్టున ఆనందంగా ఉండగలరనీ చెబుతాడు. 'అవశ్యం యాతా చిరతరముషిత్వాపి విషయాః..' (శ్లో.12) పరితాపాన్ని కలిగిస్తూ వెళ్లిపోయే భోగాలను మనిషే స్వయంగా పరిత్యజిస్తే అనంత మనశ్శాంతితో ఉండగలడు కదా అని సూచిస్తాడు. 'స్తనౌ మాంసగ్రంథీ కనక కలశానిత్యుపమితౌ..' (శ్లో.16) కవివరులు మాంసపు ముద్దలైన పయోధరాలను బంగరు కలశాలనీ, తెమడకు నెలవైన ముఖాన్ని చంద్ర బింబమనీ ఇట్లా వెగటు వాస్తవాలను ఎంతో ఉన్నతంగా చేసి వర్ణించారనీ కవికులాన్నీఘాటుగా విమర్శిస్తాడు. 'యే సన్తోష నిరన్తర ప్రముదితా..' (శ్లో.29) లోకం లోపై వాడిచ్చిన సుఖాలతోనే కొందరు ప్రమోదంగా ఉండేవారుంటారనీ, ధన లుబ్ధుల ఆశాదాహం ఎంతకూ తీరనిదనీ, మరి గొప్ప సంపదలున్న బంగారు మేరు పర్వతాన్ని ఆ బ్రహ్మ ఎందుకు, ఎవని కోసం సృష్టించాడని ప్రశ్నిస్తూ, తనకు మాత్రమిది నచ్చడం లేదనీ పెదవి విరుస్తాడు భర్తృహరి. 'సా రమ్యా నగరీ, మహా న్స నృపతీ, సామన్త చక్రం చత%ొ%' (శ్లో.41) ఆనాటి అందమైన రాజధానీ నగరమూ, ఆ మహారాజూ, ఆ సామంతరాజ సమూహమూ, పండిత సభా, చంద్ర బింబాననలూ, వందిమాగధులు, ఆ కథాకలాపాలన్నీ ఇపుడు స్మృతులు గానే మిగిలిపోయాయనీ, ఏదైనా, ఏమైనా చేయగలిగే ఆ కాలానికి నమస్కారం అంటూ మహా బలీయమైన కాల పురుషుడికీ నమస్కరిస్తాడు. 'యత్రానేకే క్వచిదపి గృహే తిష్ఠ, త్య ధైకో.. కాలః కాళ్యా భువన ఫలకే క్రీడతి ప్రాణి శారైః' (శ్లో.42) లోకం ద్యూతపాళి అనీ, కాలుడూ, కాళికాదేవీ ఇద్దరూ రాత్రీ దినమూ అనే పాచికలను పారిస్తూ మనుషులనే కాయలతో ఆటలాడుతున్నారనీ చెప్తాడు. 'క్షణం బాలో భూత్వా, క్షణమపి యువా కామ రసికః..' (శ్లోకం) జీవిత నాటకంలో నరుడు క్షణకాలం బాలుడై, క్షణకాలం యౌవన కామరసికుడై, క్షణం ధనం లేనివాడై, క్షణం సంపన్నుడై, ముసలివాడై నాటకాంతంలో యమరాజధాని అనే తెరవెనుకకు చొచ్చుకొని వెళ్లిపోతాడనీ భర్తృహరి వివరిస్తాడు. (16వ శతాబ్దంలోని ఆంగ్లకవి షేక్స్‌పియర్ సైతం జీవితాన్ని నాటకంతో పోల్చాడు) 'మోహం మార్జయ, తాముపార్జయ రతిం చన్ద్రార్ధచూడామణౌ..' (శ్లో.64) ఓ మనసా! ఇకనైనా అర్ధ చంద్ర చూడామణీధారుడైన శివుడి ఆరాధనలో లీనమవ్వు, మందాకినీ తీరభూముల్లో నివాసానికి అంగీకారం తెలుపు! అలలూ, నీటి బుడగల పట్లా, మెరుపుతీగల పట్లా, స్త్రీల పట్లా, జ్వాలా శిఖముఖాల పట్లా, పాముల పట్లా, పడియల పట్లా ఇల లో విశ్వాస ముంచదగునా- అంటూ తన మనసుకూ జాగ్రత్తలు చెబుతాడు. 'మహేశ్వరే వా జగతామధీశ్వరే, జనార్దనే వా జగదన్త రాత్మని..' (శ్లో.84) తనకు మహేశ్వరుడి పట్లా, మహా విష్ణువు పట్లా భేదభావం లేదని అంటూ అయినా తరుణ చంద్రుడిని 'తలపై ధరించిన మహేశ్వరుడి పైన తన ప్రగాఢ భక్తి' అని అంటాడు. 'కదా వారణస్యామమర తటి నీరో ధసి వసన్' (శ్లో.87) కాశీలోని పవిత్ర గంగానదీ తీరాన, గోచీ పెట్టుకుని కూర్చుండి శిరసుపై చేతులను ప్రాంజలిగా జోడించి నిలిపి ఉంచి' ఓ గౌరీనాథా! త్రిపురాంతకా 'పాలాక్షా! నను దయచూడు'మని ప్రార్థిస్తూ దినములను నిముషాల వలె తానెప్పుడు గడపల గలనో- అంటూ తహతహలాడుతాడు.

**'మహీ రమ్యా శయ్యా, విపులముపధానం**

భుజలతా..' (శ్లో.94) భూమి అతడికి-నిద్రించే విశాలశయ్యబీ అతడి బాహులతే విపులమైన తలగ డబీ అతడికి ఆకాశమే-ఆశ్రయమిచ్చే చలువ పందిరిబీ మందమారుతమే అతడికి వింజామరబీ చంద్రుడే అతడికి దీపంబీ అతడు వైరాగ్య వనితా సమాగమంతో సంతృప్తుడూ, శాంతుడుబీ ఆ యోగి ఆఖండైశ్వర్య మహారాజు వోలె హాయిగా నిదుర పోతాడు- అని యోగి జీవనాన్ని వర్ణిస్తాడు. 'మాతర్మేదిని! తాత మారుత! సఖే తేజః సుబన్ధో జల!%ొ%' 'శ్లో.100) నా తల్లీ భూమీ! నా తండ్రీ.. ఓ మారుతమా ! నా మిత్రుడా ఓ అగ్ని! నా చుట్టమా ఓ ఆకాశమా! మీకిదే చివరిసారిగా నమస్కరిస్తున్నాను, మీ సాంగత్య పుణ్యంతో కలిగిన ఉజ్జల స్వచ్ఛ జ్ఞాన ప్రకాశంతో మోహాంధకారం తొలగిపోయిన వాడినై పరబ్రహ్మలో సంలీనమైనపోతున్నాను!!! %-% అంటాడు భర్తృహరి 'వైరాగ్య శతకం'లోని చివరి శ్లోకంలో! విధాత సృష్టిలో స్థిరమైనదేదీ లేదంటూ భర్తృహరి రచించిన ఈ శతకంలోని శ్లోకాలు వైరాగ్యాన్ని ప్రబలంగా ప్రబోధించేవే! మనసుపెట్టి లోతుగా చదివితే సంసారులూ యోగులుగా మారే అవకాశాలు లేకపోలేదు!

# పరగడుపునే చియా సీడ్స్‌ను తినాలి ఎందుకంటే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు అధికంగా ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలాంటి ఆహారాల్లో చియా విత్తనాలు కూడా ఒకటి. చియా సీడ్స్‌ను చాలా మంది చూసే ఉంటారు. చిన్నగా నల్లని రంగులో ఉంటాయి. వీటిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. చియా విత్తనాలు మధ్య అమెరికాలో ముందుగా కనుగొనబడ్డాయి. తరువాత ప్రపంచవ్యాప్తంగా వీటిని వాడడం మొదలు పెట్టారు. ఇక మయన్ల కాలం నుంచే ఈ విత్తనాలను వాడుతున్నారని చరిత్ర చెబుతోంది. చియా విత్తనాలకు నీళ్లు తగిలితే అవి తమ సైజుకు 10 రెట్ల ఆకారంలోకి తెల్లని జెల్‌లాగా మారుతాయి. అందువల్ల చియా విత్తనాలను అద్భుతమైన పోషకాలకు నెలవు అని చెప్పవచ్చు. చియా విత్తనాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**జీర్ణవ్యవస్థకు..**

చియా విత్తనాలను సూపర్ ఫుడ్స్ అని పిలుస్తారు. ఎందుకంటే ఈ విత్తనాల్లో మనకు కావల్సిన ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఒక సర్వింగ్.. అంటే 28 గ్రాముల చియా విత్తనాలను తింటే మనకు 138 క్యాలరీల శక్తి లభిస్తుంది. 9 గ్రాముల కొవ్వులు, 12 గ్రాముల కార్బొహైడ్రేట్లు, 11 గ్రాముల ఫైబర్ లభిస్తాయి. ఈ విత్తనాల్లో ఉండే ఫైబర్ మనకు ఎంతగానో మేలు చేస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. చియా విత్తనాలను మనం రోజూ అనేక విధాలుగా తీసుకోవచ్చు. ఈ విత్తనాలను ఉదయం పరగడుపున తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాలను తినడం వల్ల మనకు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. చియా విత్తనాలను పరగడుపునే తినడం వల్ల ఆరోగ్యపరంగా అనేక లాభాలను పొందవచ్చు.

**శక్తి స్థాయిలు..**

ఉదయం పూట చియా విత్తనాలను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో నీళ్లు అంత త్వరగా బయటకు పోవు. దీని వల్ల యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసిపోరు. రోజంతా శరీరంలోని శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. కనుక ఉదయం చియా సీడ్స్‌ను తినాల్సి ఉంటుంది. చియా విత్తనాలను నానబెట్టిన నీళ్లను తాగినా కూడా ఎంతో ప్రయోజనం లభిస్తుంది. ఈ నీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు.

**అధిక బరువుకు..**

అధికంగా బరువు ఉన్నవారు, బరువు తగ్గాలని చూస్తున్నవారు ఉదయం చియా సీడ్స్‌ను తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఉదయం చియా సీడ్స్‌ను తినడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. అలాగే ఎక్కువ సేపు ఉన్నప్పటికీ ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాలను ఉదయం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. చియా విత్తనాల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గుండె పోటు రాకుండా జాగ్రత్త పడవచ్చు. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. చియా విత్తనాలను 1 టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో రాత్రి పూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ ఉదయం పరగడుపున చియా విత్తనాలను తింటుంటే ఎన్నో అద్భుతమైన ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## ఫార్మా విలేజ్ కాదు పారిశ్రామిక కారిడార్
# లగచర్ల దెబ్బకు మాట మార్చిన సీఎం రేవంత్

**వామపక్ష నేతలతో ఇండస్ట్రియల్ కారిడార్ అని వెల్లడి**

**గెజిట్‌లో మాత్రం ఫార్మా విలేజ్‌గా పేర్కొన్న ప్రభుత్వం**

**పేరేదైనా ప్రజల నుంచి భూముల సేకరణ తప్పదా?**




తెలంగాణ రాజ పత్రము
THE TELANGANA GAZETTE
PUBLISHED BY AUTHORITY
NOTIFICATIONS BY GOVERNMENT



వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల తిరుగుబాటుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగొచ్చారు. వికారాబాద్ జిల్లాలో ఫార్మా విలేజీ ఏర్పాటు అంశంపై మాట మార్చారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయనున్నది ఫార్మావిలేజీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని చెప్పారు. అక్కడ కాలుష్యరహిత పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని, భూసేకరణ పరిహారం పెంపు అంశాన్ని పరిశీలిస్తామని శనివారం వామపక్ష పార్టీల ప్రతినిధుల బృందానికి సీఎం భరోసా ఇచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బయోఏషియా సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ముచ్చర్లలో ప్రతిపాదిత ఫార్మాసిటీని రద్దుచేస్తున్నామని, రాష్ట్రంలో పది ఫార్మా విలేజ్‌లను ఏర్పాటుచేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. మొదటి దశలో మెదక్, వికారాబాద్, నల్లగొండలో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టంచేశారు. అయితే, ఈ మూడు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని, ప్రైవేటుగా రైతుల నుంచి భూసేకరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తేల్చిచెప్పారు. వికారాబాద్ జిల్లాలో ఫార్మావిలేజీని ఏర్పాటుచేయాలని సీఎం పట్టుదలగా ఉండటంతో అధికారులు ఫార్మా పరిశ్రమల కోసం నోటిఫికేషన్ జారీచేసి భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ ప్రాంతంలో తన అల్లుడికి చెందిన ఫార్మా పరిశ్రమను ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతోనే సీఎం ఇంత పట్టుదల చూపిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో లగచర్లలో అధికారులు భూసేకరణకు చర్యలు ప్రారంభించగా, రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. తమ భూములను ఫార్మాసిటీకి ఇచ్చేది లేదంటూ ఆందోళనకు దిగారు. లగచర్ల ఘటనలో పోలీసులు అర్థరాత్రి దళితులు, గిరిజనులు, మహిళలపై దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రభుత్వం ఈ ఏడాది 19న విడుదల చేసిన గెజిట్‌లో మాత్రం ఫార్మావిలేజీగా స్పష్టంగా పేర్కొన్నది. కొత్త గెజిట్ విడుదల చేయకుండా నోటిమాటగా సీఎం మాటమార్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో భూములు సేకరించి, తర్వాత ఫార్మా పరిశ్రమలు ఏర్పాటుచేసే కుట్ర జరుగుతున్నదని రైతులు, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### భూసేకరణ తప్పదా?

ఫార్మాసిటీ అయినా, ఇండస్ట్రియల్ కారిడార్‌ను అయినా భూసేకరణ చేయకుండా ఏర్పాటు చేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటే తప్ప రైతుల నుంచి భూసేకరణ చేయకుండా పరిశ్రమల స్థాపనకు అవకాశమే లేదని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ఫార్మాసిటీకి సరిపడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేనందునే అధికారులు భూసేకరణకు తెరలేపారు. కొడంగల్‌లో దొరల సీలింగ్ భూములు 1,156 ఎకరాలు పడావుగా ఉన్నాయని, వాటిని పరిశ్రమల కోసం తీసుకునే అంశాన్ని పరిశీలించాలని వామపక్షాలు సీఎంకు సూచించాయి. కాగా, సీఎం మాత్రం భూసేకరణకు నష్ట పరిహారం పెంచే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పడం గమనార్హం. దీనినిబట్టి పరిశ్రమల కారిడార్ కోసం సీఎం భూసేకరణ చేయించేందుకే పట్టుదలగా ఉన్నట్టు స్పష్టమవుతున్నది. వామపక్షాలు సూచిస్తున్నట్టుగా ప్రభుత్వం సీలింగ్ భూములను తీసుకుంటుందా? రైతుల నుంచి భూములను సేకరించేందుకు మొగ్గు చూపుతుందా? అనేది రానున్నరోజుల్లో తేలిపోతుంది. బీఆర్‌ఎస్ ప్రభు త్వం ప్రతిపాదించిన ముచ్చర్ల ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించడం కాంగ్రెస్ సర్కారుకు తలపోటుగా మారింది. ఆ భూముల్లోనే ఫార్మాసిటీని యథాప్రకారం అమలుచేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదికాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

## ఏ సమయంలో ఎండ ద్వారా మనకు
# విటమిన్ డి ఎక్కువగా లభిస్తుంది



మన శరీరానికి విటమిన్ డి ఎంతో అవసరం అన్న విషయం అందరికీ తెలిసిందే. రోజూ కాసేపు సూర్యకాంతిలో మన శరీరం తగిలేలా ఉంటే మన ఒంట్లో విటమిన్ డి తయారవుతుంది. విటమిన్ డి తగినంతగా ఉంటేనే మన ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే రోగ నిరోధక వ్యవస్థను కూడా విటమిన్ డి ప్రభావితం చేస్తుంది. విటమిన్ డి వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా శరీరంలో పలు జీవక్రియలు సక్రమంగా జరిగేందుకు కూడా మనకు విటమిన్ డి అవసరం అవుతుంది. అయితే రోజులో సూర్యకాంతి ఏ సమయంలో ఎక్కువగా ఉంటుంది, ఏ సమయంలో మనం ఎండలో నిలబడితే మన శరీరం ఎక్కువ విటమిన్ డిని తయారు చేసుకుంటుంది.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### ఏ సమయంలో..?

రోజులో ఉదయం లేదా సాయంత్రం సమయంలో అతినీలలోహిత కిరణాల ప్రభావం తక్కువగా ఉంటుంది. కనుక ఉదయం 8 గంటల లోపు లేదా సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య సూర్య కాంతి తగిలేలా ఎండలో నిలబడాలి. దీంతో సూర్యకాంతిని గ్రహించుకుని శరీరం విటమిన్ డిని తయారు చేసుకుంటుంది. విటమిన్ డిని శరీరం అలా తయారు చేసుకుని పలు అవసరాలకు ఉపయోగించుకుంటుంది. అయితే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యకాంతి తీవ్రత ఎక్కువ. సూర్యకాంతి ద్వారా శరీరం ఈ సమయంలోనే ఎక్కువ విటమిన్ డిని తయారు చేసుకుంటుంది.

### ఉదయం అయితే మంచిది..

అయితే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య మనం ఎండ తీవ్రత కారణంగా ఎండలో నిలబడలేం. అందుకు గాను కొందరు సన్ ప్రొటెక్షన్ క్రీమ్‌లను రాసుకుంటారు. అయితే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, విటమిన్ డిని శరీరం ఎక్కువగా తయారు చేసినప్పటికీ, ఈ సమయంలో వచ్చే కాంతిలో అతినీలలోహిత కిరణాలు ఎక్కువగా ఉంటాయి కనుక శరీరానికి హాని కలుగుతుంది. కనుక ఉదయం 8 గంటల లోపు అయితే చాలా మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల సూర్యకాంతిని శరీరం తగినంతగా గ్రహించి విటమిన్ డి ని తయారు చేసుకుంటుంది. ఇక విటమిన్ డి మనకు పలు ఆహారాల ద్వారా కూడా లభిస్తుంది.

### విటమిన్ డి ఉండే ఆహారాలు..

కోడిగుడ్లు, చీజ్, నారింజ పండ్లు, పుట్టగొడుగులు, మటన్ లివర్, చేపలు, రొయ్యలు, జున్ను, నెయ్యి, మొక్కజొన్న, పాలు, పచ్చి బఠానీలు వంటి ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా మనం విటమిన్ డిని పొందవచ్చు. విటమిన్ డి పెద్దలకు రోజుకు 20 మిల్లీగ్రాముల మేర అవసరం అవుతుంది. విటమిన్ డి లోపిస్తే మన శరీరం పలు లక్షణాలను సూచిస్తుంది. వాటిని పరిశీలించడం ద్వారా శరీరంలో విటమిన్ డి లోపించిందని అర్థం చేసుకోవచ్చు. విటమిన్ డి లోపిస్తే ఎముకలు బలహీనంగా మారిపోతాయి. దీంతో ఎముకల్లో నొప్పి వస్తుంటుంది. అలాగే కండరాలు బలహీనంగా మారి ఒళ్లంతా నొప్పులుగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో తరచూ ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతుంటారు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు తరచూ వస్తుంటాయి. ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడాలి. అలాగే పైన తెలిపిన ఆహారాలను తరచూ తింటుండాలి. దీంతో విటమిన్ డి లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# అమెరికాలో కేసు భారత్‌లో దుమారం



విద్యుత్ ఒప్పందాల్లో అదానీ లంచాల వ్యవహారంపై అమెరికాలో కేసు నమోదైంది. దీంతో మన దేశంలో రాజకీయ దుమారం చెలరేగింది. ప్రధానంగా ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో అదానీ ప్రభావం కనిపిస్తున్నది. ఇప్పటికిప్పుడు ఏదో అయిపోతుందని కాదు కానీ, తమ దేశ చట్టాల ప్రకారం కేసును అమెరికా ముందుకు తీసుకువెళ్తే మాత్రం పెను ప్రకంపనలు తప్పవు. ఇతర ప్రయోజనాలు ఆశించి మన దేశంలో లాగానే వ్యవహరిస్తే మాత్రం అదానీ వివాదం టీ కప్పులో తుఫాన్ వలె ముగిసిపోతుంది. విద్యుత్ ఒప్పందాల్లో రూ.2 వేల కోట్ల వరకు లంచాల ఆరోపణలపై గౌతమ్ అదానీతో పాటు సాగర్ అదానీ, వినీత్ జైన్, రంజిత్ గుప్తా, సిరిల్ కబా నెస్, సౌరవ్ అగర్వా ల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్ సహా ఎనిమిది మందిపై కేసులు నమోదయ్యాయి. అమెరికా న్యాయవిభాగం అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలు అందుబాటులో ఉన్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ఒప్పందాల్లో లంచాల వ్యవహారంపై కేసు అమెరికాలో నమోదు కాగా, ఆ కంపెనీ కార్యకలాపాలు భారత్‌లో నిర్వహిస్తున్నది. విద్యుత్ ఉత్పత్తి చేసేదీ, వినియోగించేదీ ఇక్కడే. ఒప్పందాలు చేసుకున్నదీ ఇక్కడి రాష్ట్రాలతోనే. అయితే అమెరికాలో కేసులేమిటి? అమెరికాకు ఏం సంబంధం? అనే సందేహాలు కలుగవచ్చు. గ్రీన్ ఎనర్జీ కోసం అదానీ కంపెనీ అమెరికన్ల నుంచి కూడా నిధులు సేకరించింది. అందుకోసం అదానీ కంపెనీ గురించి ఆ దేశంలో ఇన్వెస్టర్లకు సమాచారం ఇచ్చారు. తమ కంపెనీ లంచాలకు వ్యతిరేకమని, విలువలు పాటించామని తప్పుడు సమాచారం ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ. లంచాల వ్యవహారం మన దేశంలోనే జరిగినా.. అది అమెరికా నిబంధనలకు విరుద్ధం. కాబట్టి, అమెరికా చట్టాల ప్రకారం కేసులు అక్క డ నమోదయ్యాయి. అదే భారత్‌లో అయితే గతంలో వచ్చిన ఆరోపణలు టీ కప్పులో తుఫాన్‌లా ముగిసినట్టే ఇప్పుడూ అలాగే ముగిసేవి. కానీ, ఇప్పుడు కేసులు నమోదైంది అమెరికాలో కాబట్టి అంత సులువుగా సమసిపోతాయనే అంచనాకు రాలేం. రెండు దేశాల మధ్య సంబంధాలు, ఇతర అనేక అంశాలు ఈ కేసుపై ప్రభా వం చూపుతాయి. బైడెన్ శకం మరో రెండు నెలల్లో ముగిసిపోయి.. ట్రంప్ శకం ప్రారంభం కానున్నది. దీనిపై బైడెన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదు. రెండు నెలల్లోనే నిర్ణయాలు వెలువడతాయా? లేక ట్రంప్ పగ్గాలు చేపట్టేదాకా కేసు కొనసాగుతుందా అనేది కూడా మనం చెప్పలేం. 'ఓటుకు నోటు కేసులో ఏకంగా ఎమ్మెల్సీనే కొనేందుకు రూ.50 లక్షల నగదుతో పట్టుబడ్డ రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని మరీ ముఖ్యమంత్రిని చేశారు. రూ.2 వేల కోట్ల లంచం ఆరోపణలు వచ్చిన అదానీ ఒకవేళ కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అతడిని ప్రధానమంత్రిని చేసేవారా?' అని నెటిజన్లు రాహుల్‌గాంధీని ఒక ఆట ఆడుకుంటున్నారు. ఒకవైపు న్యాయస్థానాల్లో కేసు నడుస్తుండగా నే దేశంలో జోరుగా రాజకీయాలు సాగుతున్నాయి. రాజకీయ పక్షాలు ప్రతి అంశం నుంచి ప్రయోజనాలను ఆశిస్తాయి. అమెరికా కోర్టు అదానీ అరెస్టుపై ప్రకటన చేయగానే ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించా రు. ఒక ముఖ్యమంత్రిపై రూ.10-15 కోట్ల ఆరోపణలు రాగానే అతన్ని అరెస్టు చేశారని, మరి రూ.2 వేల కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినా అదానీని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయ న ప్రశ్నించారు. నిజమే ఎలాంటి ఆధారాలు లేకపోయినా లిక్కర్ స్కామ్ అంటూ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. అదే విధంగా ఝార?ండ్ సీఎంనూ అరెస్ట్ చేశారు. మరి అమెరికా వంటి అగ్రరాజ్యం కోర్టు చెప్పినా అదానీని ఎందుకు అరెస్టు చేయడం లేదు. రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలో న్యాయం ఉన్న ది. అయితే ఆయన వేసిన ప్రశ్నకు కౌంటర్‌గా సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు సంధించిన ప్రశ్నలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి. 'అదా నీ విద్యుత్ ఒప్పందాల కోసం లంచాలు ఇవ్వజూపారనేది ఆరోపణలు మాత్రమే. నిజం కావచ్చు, కాకపోవచ్చు. ఆరోపణలకే అదానీని అరెస్టు చేయాలని రాహుల్ పట్టుబడుతున్నారు. మరి ఏకంగా ఓటుకు నోటు కేసులో శాసనమండలి సభ్యుడిని కొనేందుకు రూ.50 లక్షల నగదుతో దొరికిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ముఖ్యమంత్రిని చేశారు. మరి రూ.2 వేల కోట్ల లంచం ఆరోపణలు వచ్చిన అదానీ ఒకవేళ కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అతన్ని ప్రధానమంత్రిని చేసేవారా?' అని నెటిజన్లు రాహుల్‌గాంధీ ని ఆడుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకులు అదానీ వ్యవహారంలో మోదీని తప్పుబడితే.. బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డిని ఆడుకుంటున్నారు. అదానీ వ్యవహారంలో మోదీని తప్పుపట్టేవారు.. రూ.వంద కోట్ల విరాళం అదానీ నుంచి తీసుకున్న వ్యవహారంలో, అదానీతో చేసుకున్న ఒప్పందాల వ్యవహారంలో రేవంత్ రెడ్డిని ఎందుకు తప్పుబట్టడం లేదని, అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని బీజేపీ నాయకులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. అదానీ కేసు ఎలా ముగుస్తుందనేది అమెరికా కోర్టు నిర్ణయిస్తుంది. ఈ లోపు రాజకీయ పక్షాల న్నీ తమ పార్టీల కోణంలో రాజకీయం చేస్తున్నా యి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ.. అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించారు. గతంలో రాహుల్ కూడా అదానీపై ఆరోపణలు చేశారు, ఎన్నికల సమయంలో ట్రక్కుల్లో అదానీ నుంచి నోట్ల కట్టలు రాగానే మౌనం వహించార ని మోదీ ఆరోపించారు. ఈ ఆరోపణల ప్రకారం కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు పంపించిన అదానీకి ఇప్పుడు బీజేపీ ఏకంగా అధికార ప్రతినిధిగా అం దగా నిలవాల్సిన అవసరమేమిటి? ట్రక్కుల్లో నోట్ల కట్టలు పంపించే అదానీపై ప్రభుత్వం ఎం దుకు చర్య తీసుకోవడం లేదు? అంటే ప్రధాని స్థాయి వాళ్లు కూడా ఎన్నికల్లో నోటికి వచ్చింది మాట్లాడుతారన్న మాట. వారు కూడా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తారన్న మాట. ఈ లంచాల వ్యవహారంతో ఏపీకి కూడా సం బంధాలు ఉండటంతో టీడీపీ అనుకూల మీడి యా అదానీ కన్నా జగన్‌నే ఎక్కువగా టార్గెట్ చేస్తున్నది. జగన్ హయాంలో జరిగిన ఒప్పందా ల్లో అదానీ లంచాలు ఇచ్చారని టీడీపీ ఆరోపిస్తు న్నది. అదే నిజమైతే ఆ ఒప్పందాలను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రద్దు చేస్తుందా? రాజకీయ విమర్శలే తప్ప ఒప్పందాల రద్దు వంటి చర్యలు ఉండవనిపిస్తున్నది. ఓ సినిమాలో చిరంజీవి ఫ్యాన్‌గా రవితేజ నటిస్తాడు. తన మీద చేయి వేయడం అంటే ఆల్మోస్ట్ చిరంజీవి మీద చెయ్యి వేసినట్టేనని రవితేజ అంటాడు. అదానీ ఒప్పందా లు రద్దు చేసుకోవడం అంటే ఆల్మోస్ట్ మోదీతో బాబు ఒప్పందాలు రద్దు చేసుకోవడమే. ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న ఏపీ ప్రభుత్వం ఒప్పందాన్ని రద్దు చేసుకొని మోదీకి దూరమయ్యే అవకాశమే లేదు. టీడీపీ, దాని అనుకూల మీడియా అదానీ, మోదీలను మినహాయించి జగన్‌పై విమర్శలకే పరిమితమవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే.. అదానీ బృందంపై అమెరికా లో కేసు వార్త బయటకు రాగానే దేశీయ స్టాక్ మార్కెట్ విలవిలలాడిపోయింది. అదానీ గ్రూప్ కు చెందిన అన్ని స్టాక్స్ 10-20 శాతం వరకు పడిపోయాయి. ఈ ప్రభావం మొత్తం మార్కెట్‌పై చూపింది. మరుసటి రోజు మార్కెట్ కోలుకున్నా అదానీ గ్రీన్ ఎనర్జీపై మాత్రం నీలినీడలు అలానే కమ్ముకున్నాయి. మోదీ ఉన్నంతవరకు అదానీకి ఏమీ కాదనే మాటలు చాలా బలంగా వినిపిస్తున్నాయి. నిజంగా అదానీ లంచం ఇచ్చా రా? లేదా? అనేది అమెరికా కోర్టు తేలుస్తుంది. అయితే, మన దేశంలో ఒక పాన్‌షాప్ పెట్టాల న్నా, ఇల్లు కట్టుకోవాలన్నా ఎవరో ఒకరికి లంచం ఇవ్వక తప్పదు. ఇవ్వకపోతే పని ముందుకు సాగదు. ఈ విషయం మనందరికీ అనుభవమే. లంచం ఇచ్చారా? లేదా? అనేది దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

# మానుకోటలో లగచర్ల లడాయి




తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నారా? మరో మహత్తర పోరాటానికి తెలంగాణ గడ్డ నాంది పలకబోతున్నదా? గతంలో జరిగిన ఉద్యమాలు పునరావృతం కాబోతున్నయా? రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఔననే సమాధానం చెప్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో జరుగుతున్న నిర్బంధకాండపై, గిరిజనుల భూ పోరాటానికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా యుద్ధభేరీ మోగడం గమనార్హం. లగచర్లలో తిరుగుబాటు రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టించడమే కాదు, ఊరూరా తిరుగుబాటు ఉద్యమాలకు ఊపిరిపోసింది. మహబూబాబాద్‌లో గిరిజనులంతా ఏకమై ఈ నెల 25వ తేదీన గిరిజన సభ నిర్వహించబోతున్నారు. లంబాడ గిరిజను లు లగచర్లకు తోటి గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకొని, వారికి సంఘీభావం గా ఆ సభ నిర్వహించనున్నారు. అందుకే గిరిజన బిడ్డలకు జరిగిన అన్యాయంపై చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. లగచర్ల గిరిజన రైతులకు మద్దతుగా మహబూబాబాద్ గిరిజను లు సభ నిర్వహిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో వణుకు పుడుతున్నది. ఆ సభకు అనుమతి ఇవ్వకపోవడమే అందుకు తార్కాణం. లగచర్ల లడాయి ఇక రాష్ట్ర లడాయిగా మారబోతుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఎందుకంటే 20వ తేదీన ఆ సభను నిర్వహించాలని గిరిజనులు అన్నిరకాలుగా సమాయత్తమైతే, అర్ధరాత్రి సభ అనుమతులను పోలీసులు రద్దుచేసి తమ నియంతృత్వాన్ని, నిరంకుశత్వాన్ని చాటుకున్నా రు. అర్ధాంతరంగా సభ అనుమతిని ఎందుకు రద్దు చేశారనడిగితే పైనుంచి ఆదేశాలు వచ్చిన ట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. అయినా గిరిజన ప్రజలు ఏ మాత్రం అదరకుండా, బెదరకుండా ఎలాగైనా సభ నిర్వహించాలని ప్రతిపక్ష పార్టీ నేతల వారి సూచనల తో మహబూబాబాద్ రైతులు కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేశారు. లగచర్ల గిరిజన రైతు లకు మద్దతుగా సభ నిర్వహించేందుకు మాకు అనుమతులు ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకు న్నారు. వారి మొరను ఆలకించిన రాష్ట్ర అత్యున్న త న్యాయస్థానం ఈ నెల 25వ తేదీన సభ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో గిరిజనుల న్యాయ పోరాటం ఫలించింది. తమ కు, తమ గళాలకు స్వాతంత్ర్యం వచ్చిందన్నట్టుగా, తాము తొలి విజయం సాధించామన్నట్టుగా, సమరోత్సాహంతో గిరిజనులు సభ ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు. ఎక్కడో జరిగిన లగచర్లకు, ఇక్కడ ఉన్న మానుకోటకు సంబం ధం ఏమున్నదనే ప్రశ్న అన్ని వర్గాల్లో రావచ్చు. అయితే, లగచర్ల లడాయి ఒక్క కొడంగల్‌కే పరిమితం కాలేదు. అది రాష్ట్రమంతటా విస్తరించిం ది. అందులో భాగంగానే మానుకోటలో సభ జరుగనున్నది. తెలంగాణ ఉద్యమం కూడా మానుకోట నుంచే మలుపు తిరిగిందన్న వాస్తవాన్ని ప్రభుత్వ యంత్రాంగం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే మానుకోట గిరిజన రైతులు మరో ఉద్యమానికి ముగ్గు పోస్తున్నట్టే అనిపిస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకున్నా.. మహబూబాబాద్ గిరిజన సభలో వక్తలు తెలిపే సంఘీభావం, ఆ సభలో చేసే గిరిజనుల తీర్మానాలు లగచర్ల రైతులకు కొండంత భరోసాను ఇవ్వనున్నాయి. మానుకోట ప్రజలు, బీఆర్‌ఎస్ నేతలే కాదు, మహబూబ్‌నగర్ నుంచి ములుగు దాకా, మధిర నుంచి మెదక్ దాకా యావత్ రాష్ట్ర రైతాంగం లగచర్ల కర్షకులకు అండగా నిలవనున్నదనే సంకేతాలు యువనేత కల్వకుంట్ల తారక రామారావు నోట వెలువడనున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి న తర్వాత, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నాక రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రైతులు పడుతున్న అవస్థలు చెప్పనలవి కాదు. రైతాంగం కష్టాలకు భూ సమస్యలు తోడవ్వడంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గుర్తుకొస్తున్నది. పోరాడితే పోయేదేమీ లేదన్న తెగింపుతో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం రైతు కూలీలు తిరగబడిన అపూర్వ ఘట్టం కండ్ల ముందు కదలాడు తున్నది. రక్తాక్షరాలతో చరిత్ర లిఖించిన సంద ర్భమది. నేడు లగచర్ల ఘటన కూడా అచ్చం అలాగే తలపిస్తున్నది. ఫార్మా విలేజీ కోసం రైతుల భూములను కాంగ్రెస్ సర్కార్ గుంజుకుంటున్న తీరు, వారిపై పోలీసులు చేస్తున్న దాష్టీకాన్ని చూస్తుంటే రజాకార్లే గుర్తుకొస్తున్నా రు. ఇదిలా ఉంటే సీఎం సొంత నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అంతేకాదు, తమ చావుకు కారణం సీఎం, అతని అన్నదమ్ములేనని వాంగ్మూలం రాసి చనిపోతున్నారు. ఇంతటి విషాదం ఈ ప్రజాస్వా మ్య దేశంలో నేనెప్పుడూ చూడలేదు. అయినా ఈ ఘటనపై ముఖ్యమంత్రి కాని, ఆయన మంత్రివర్గం కాని స్పందించడం లేదంటే రైతు లపై వారికి ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. డైవర్షన్ రాజకీయాల్లో ఆరితేరిన ముఖ్యమంత్రి సందెట్లో సడేమియా అన్నట్టు ధాన్యం కొనుగోళ్ల సమస్యను పక్కదారి పట్టించారు. బోనస్ ఇస్తా మని బోగస్ మాటలు మాట్లాడిన ప్రభుత్వం ఇప్పుడు రైతులకు చెయ్యిస్తున్నది. అంతేకాదు, గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధును రేవంత్ సర్కారు ఎత్తివేసింది. రైతులకు రుణమా ఫీ చేశామని ప్రగల్భాలు పలుకుతూ పల్లెలకు పోతున్న కాంగ్రెస్ నాయకులను తరుముతున్నా రు. ఇదిలా ఉంటే విద్యుత్ కోతలు గురించి ఎంత తక్కువ చెప్తే అంత మంచిది. సబ్సిడీలను నిలిపివేయడంతో రైతులు, రైతు కూలీలు కాంగ్రె స్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. మొత్తంగా ఆకలిచావులు, ఆత్మహత్యలతో రాష్ట్రం తెల్లవారు తున్నది. ఏడాది కూడా పూర్తవకుండానే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసిగి వేసారిపోయారు.అందుకేనేమో నాడు నిజాం సర్కారుకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం సాగినట్టే.. నేడు రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. తెలంగా ణ గడ్డ మీద భూ పోరాటాలు, ఉద్యమాలకు రైతులు కదం తొక్కుతున్నారంటే.. రేవంత్ నేతృత్వంలోని ఈ నెనరు లేని కాంగ్రెస్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డట్టే లెక్క.

# వ్యాయామం ఆనందంగా.. హాయిగా!



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవనశైలిలో నిస్సత్తువ ఆవహించడం వ్యాయామం అంటే ఉత్సాహం అంతగా ఉండదు. అయితే, శారీరకంగా, మానసికంగా బలంగా ఉండాలంటే నిరంతరం చురుగ్గా ఉండటం కీలకం. ఎప్పుడైనా నిస్సత్తువగా అనిపిస్తే మిమ్మల్ని మీరు ఉత్సాహపర్చుకోవడానికి ఆచరణ సాధ్యమైన కొన్ని వ్యూహాలను అమలుచేయాలి.

**సాంకేతిక సహకారం**

ఫిట్‌నెస్ యాప్స్‌ను ఉపయోగించుకోవాలి. మీ పురోగతి ఎలా ఉందో వాటి ద్వారా తెలుసుకుంటూ ఉండాలి.

**చిన్నగా మొదలుపెట్టి**

మొదట్లో చేయగలిగే పనులతో ప్రారంభించాలి. ఓ పది నిమిషాల నడకతోనే తేడా కనిపిస్తుంది. క్రమంగా మీ శక్తి స్థాయిలను పెంచుకుంటూ పోవాలి.

**వాస్తవ లక్ష్యాలు**

నిస్సత్తువ ఆవహించకుండా ఉండాలంటే మీరు సాధించగలిగే లక్ష్యాలను మాత్రమే మీ ముందు ఉంచుకోండి.

**ఆనందించే కార్యక్రమాలు**

వ్యాయామాలను మీరు హాయిగా చేయగలిగే వాటినే ఎంచుకోవాలి. డాన్సింగ్, ఈతకొట్టడం ఏదైనా సరే దాన్ని ఆనందంతో చేస్తే బోర్‌గా అనిపించదు.

**రోజువారీ పనుల్లో కదలిక**

పై అంతస్తుకు వెళ్లడానికి లిఫ్ట్ బదులుగా మెట్లెక్కడం, దగ్గరలో ఉన్న ప్రదేశాలకు నడుస్తూనో, సైకిల్‌పైనో వెళ్లడం చేయాలి. ఇలాంటి చిన్నచిన్న మార్పులు వ్యాయామానికి ప్రత్యేకంగా సమయం కేటాయించే అవసరం లేకుండానే మిమ్మల్ని చురుగ్గా ఉంచుతాయి.

**అండగా కొందరు**

మీ స్నేహితులతో కలిసి వ్యాయామం చేయండి. మీ ఫిట్‌నెస్ లక్ష్యాలను వారితో పంచుకోండి. అలా మిత్రుల మద్దతు పొందండి.

**శరీరాన్ని వినండి**

మీ శరీరం ఏం చెబుతుందో వినండి. మీకు కష్టంగా అనిపించే పనులకు వెళ్లకూడదు. తీవ్రమైన అలసట ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. మీ సెలవు రోజులను శరీరం కుదురుకోవడానికి ఓ అవకాశంగా మలుచుకోవాలి.

**నిద్ర, పోషకాహారం**

రోజంతా శక్తి సరిపోయినంత ఉండాలంటే తగినంత నిద్ర అవసరం అనే సంగతి మర్చిపోవద్దు. అలానే తాజా పండ్లు, కూరగాయలు, తేలికైన ప్రొటీన్లు, ముతకధాన్యాలతో కూడిన పోషకాహారం తీసుకోవాలి.

## ఆపిల్ ఐఫోన్లు, పాడ్, మ్యాక్ యూజర్లు బీ అలర్ట్ సెక్యూరిటీ అప్ డేట్ చేసుకోవాలన్న కేంద్రం



ఆపిల్ ఐఫోన్, ఐపాడ్, మ్యాక్‌లు వాడే వారు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వశాఖ అనుబంధ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం హెచ్చరించింది. అనుమతుల్లేకుండా ఫోన్లలోకి హ్యాకర్లు చొరబడి డేటా చోరీ చేయడంతోపాటు ఆ ఫోన్లు నియంత్రణలోకి తీసుకునే ముప్పు ఉందని తెలిపింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో రెండు రకాల బలహీనతలు గుర్తించాం. వాటిని సైబర్ అటాకర్లు వాడుకుని ఎక్స్ఎస్ఎస్ దాడులు చేసే అవకాశం ఉంది. ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్-ఎస్‌ల్లో 18.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్‌ల్లో 17.7.2 ముందు వర్షన్లు, ఆపిల్ మ్యాక్ ఓఎస్ సుక్వోయా 15.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ విజన్ ఓఎస్ 2.1.1 ముందు వర్షన్, ఆపిల్ సఫారీ 18.1.1 ముందు వెర్షన్ వాడే వారు అప్రమత్తంగా ఉండాలని సెర్ట్-ఇన్ హెచ్చరించింది. ఈ వర్షన్ల యూజర్లు తమ ఆపిల్ డివైజ్‌ల్లో సెక్యూరిటీ అప్ డేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకోవడంతోపాటు సరికొత్తగా సాఫ్ట్ వేర్ వర్షన్లు ఇన్ స్టాల్ చేసుకోవాలని తెలిపింది. ఇటీవలి కాలంలో ఆపిల్ ఫోన్లు, ఇతర డివైజ్‌ల్లో భద్రతపై సెర్ట్-ఇన్ తరుచుగా హెచ్చరికలు జారీ చేస్తోంది. గత ఏప్రిల్ నెలలోనూ ఇవే హెచ్చరికలు జారీ చేసింది.

## అప్పటి వరకూ అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టం తేల్చేసిన ఫ్రాన్స్ విద్యుత్ సంస్థ టోటల్ ఎనర్జీస్




గౌతం అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ సంస్థలకు గట్టి షాక్ తగిలింది. అదానీ గ్రూప్‌పై అమెరికా కోర్టులో కేసు తేలేంత వరకూ ఆ గ్రూప్ సంస్థల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టబోమని ఫ్రాన్స్ విద్యుత్ తయారీ సంస్థ 'టోటల్ ఎనర్జీస్' సోమవారం ప్రకటించింది. అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ గత సెప్టెంబర్‌లో 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో తమ హక్కులను కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని టోటల్ ఎనర్జీస్ తెలిపింది. 'అమెరికా కోర్టులో అభియోగాల్లో నిజానిజాలపై టోటల్ ఎనర్జీస్ భాగస్వామి కావడం గానీ, లక్ష్యంగా చేసుకోవడం గానీ చేయలేదు. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)లో మైనారిటీ వాటాదారు (19.75 శాతం), ఏజీఈఎల్ జాయింట్ వెంచర్‌లో 50 శాతం వాటాదారుగా మా హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం' అని టోటల్ ఎనర్జీస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 2021 జనవరిలో అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ 19.75 శాతం వాటా కొనుగలు చేసింది. 2020లో ఏజీఈఎల్ 23, 2023లో ఏఆర్ఈఎల్9, 2024లో ఏఆర్ఈఎల్64 అనే జాయింట్ వెంచర్ సంస్థల్లో టోటల్ ఎనర్జీస్ 50 శాతం వాటా కలిగి ఉంది.

## భారీగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..!



దేశ రాజధానిలో బంగారం తులం ధర సోమవారం రూ.1000 క్షీణించి రూ.79,400లకు పడిపోయింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1000 తగ్గి రూ.79,000లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1600 పతనమై రూ.91,700 వద్ద స్థిర పడింది. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.93,300 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.1071 తగ్గి రూ.76,545లకు చేరుకున్నది. కిలో వెండి ధర డిసెంబర్ డెలివరీ ధర రూ.1,468 పతనమై రూ.89,300 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 40.80 డాలర్లు పతనమై 2696.40 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.7 శాతం తగ్గి 31.24 డాలర్లు పలికింది.

## ఇండ్ల రుణాల వడ్డీపై ఆదాయం పన్ను మినహాయించాలి కేంద్రానికి క్రెడాయ్ అప్పీల్



అఫార్డబుల్ హౌసింగ్ అనే పదానికి నిర్వచనం సవరించాలని కేంద్రాన్ని ప్రముఖ రియాల్టీ డెవలపర్ల సంస్థ %-% కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కోరింది. రోజురోజుకు అఫార్డబుల్ హౌసింగ్‌కు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇండ్ల రుణాలపై వడ్డీ చెల్లింపులకు పన్ను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టం కింద ఇంటి రుణాలు తీసుకున్నవారు రుణాలపై రూ.2 లక్షల వడ్డీ చెల్లింపుపై ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ మొత్తం వడ్డీ చెల్లింపునకు ఆదాయం పన్ను రాయితీ కల్పించాలని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ అభ్యర్థించారు. క్రెడాయ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రూ.45 లక్షల్లోపు అఫార్డబుల్ హౌసింగ్ అన్న నిర్వచనాన్ని రూ.75-80 లక్షలకు సవరించాలని కోరారు. అలాగే రూ.75-80 లక్షల్లోపు విలువ గల నిర్మాణంలో ఉన్న ఇండ్ల నిర్మాణాలపై జీఎస్టీ ఒకశాతానికి పరిమితం చేయాలని అభ్యర్థించారు. ఇప్పుడు రూ.45 లక్షల్లోపు విలువ గల ఇండ్ల నిర్మాణంపై జీఎస్టీ ఒక్క శాతం ఉంది. రూ.45 లక్షలపై చిలుకు విలువ గల నిర్మాణంలోని ఇండ్లపై ఐదుశాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనిపై డెవలపర్లు ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లయిమ్ చేసుకునేందుకు నిబంధనలు అనుమతించడం లేదు. 2017లో అఫార్డబుల్ హౌసింగ్ అంటే రూ.45 లక్షల్లోపు విలువ గల ఇల్లు అని నిర్ణయించారు. కానీ 2017 నుంచి పెరిగిన వార్షిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నా, ఈ పరిమితిని రూ.75-80 లక్షలకు పెంచాలని బొమన్ ఇరానీ కోరారు. జీఎస్టీ తగ్గించడంతోపాటు అఫార్డబుల్ హౌసింగ్ నిర్వచనాన్ని సవరిస్తే ఇండ్ల కొనుగోలుదారులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ఇక ఇండ్ల నిర్మాణ అనుమతులకు 12 నుంచి 18 నెలల వరకూ టైం పడుతుందని, వేగంగా అనుమతులు ఇచ్చేలా చూడాలని అభ్యర్థించారు.

# ఆకర్షణీయ సిబిల్ స్కోర్‌కు ఆరు సూత్రాలు




ఫైనాన్స్‌లో మూడంకెల క్రెడిట్ స్కోర్‌కు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. మన దేశంలో వ్యక్తులు, కంపెనీల రుణ పరపతిని వారివారి రుణ చరిత్రల ఆధారంగా మదింపు చేయడంలో సిబిల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్) సమాచారాన్ని ప్రధానంగా రుణదాతలు (బ్యాంకులు, ఇతరత్రా ఆర్థిక సంస్థలు) విశ్వసిస్తున్నారు. 300 నుంచి 900 వరకు క్రెడిట్ స్కోర్లను సిబిల్ ఇస్తున్నది. రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర రుణ సదుపాయాల కల్పనలో వ్యక్తులు, సంస్థల అర్హతను నిర్ధారించడంలో ఈ స్కోరే కీలకం. అధిక స్కోర్ రుణగ్రహీతల ఆర్థిక పరిపుష్ఠికి నిదర్శనంగా నిలుస్తుంది. దీంతో రుణాలు సులభంగా లభిస్తాయి. పైగా తక్కువ వడ్డీరేటుకే దొరుకుతాయి. అలాగే స్కోర్ తగ్గితే రుణ లభ్యత అవకాశాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. వడ్డీరేట్లూ ఎక్కువగానే పడుతాయి. సిబిల్ స్కోర్ 750, అం తకన్నా ఎక్కువగా ఉంటే వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులను విరివిగా అందుకోవచ్చు. ఒకవేళ స్కోర్ 685 కంటే తక్కువగా ఉంటే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు రుణాలిచ్చేందుకు వెనుకాడుతాయి. కాబట్టి ఆకర్షణీయ సిబిల్ స్కోర్ కూడా ఆర్థిక లక్ష్యాల్లో ప్రధానమే.

### సకాలంలో చెల్లింపులు

క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే అంశాల్లో సకాలంలో జరిపే చెల్లింపులు కీలకం. తీసుకున్న రుణాలను గడువులోగా చెల్లించడం, వాటి ఈఎంఐలను నిర్ణీత తేదీల్లో మిస్సవ్వకుండా చూసుకోవడం ముఖ్యం. పేమెంట్లలో ఆలస్యం క్రెడిట్ స్కోర్‌ను వేగంగా తగ్గించడమేగాక, డిఫాల్టర్ (ఎగవేతదారు లేదా మొండి బకాయి)గా మార్చే ప్రమాదమూ ఉన్నది. దీనివల్ల భవిష్యత్తులో రుణ సదుపాయాలను అందుకోవడం కష్టమవుతుంది. ముఖ్యంగా గృహ, వాహన రుణాలు పొందడం పెద్ద సమస్యగానే పరిణమిస్తుంది.

### పరిమితంగా రుణాలు

రుణాలను పరిమితంగా తీసుకోవడమే ఉత్తమం. మనకున్న రుణ పరిమితిలో దాదాపు 30 శాతాన్ని మాత్రమే వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే క్రెడిట్ స్కోర్ బాగుంటుందని చెప్తున్నారు. సామర్థ్యానికి మించి ఉండే రుణ భారం వల్ల ఇబ్బందులు తప్పవు. కనుక అత్యవసరమైతే తప్ప రుణాల జోలికి వెళ్లకుండా ఉండటమే తెలివైన పని. అంతేగాక కీలకమైన గృహ రుణాల వంటి వాటికి అర్హత అనేది ఉంటుంది. కాబట్టి ప్రతీ చిన్న అవసరానికి అప్పులు చేయకుండా ఉండాలి.

### అప్పుల అన్వేషణ వద్దు

కొత్త రుణాల కోసం తరచూ అన్వేషించడం కూడా మన క్రెడిట్ స్కోర్‌ను రిస్కులో పడేస్తుంది. రుణాల కోసం ఎక్కువగా వాకబు చేయడం వల్ల మన ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న సంకేతాలు క్రెడిట్ బ్యూరో సంస్థలకు వెళ్తాయి. దీనివల్ల మన క్రెడిట్ స్కోర్ తగ్గిపోతూ ఉంటుంది. కాబట్టి అవసరం ఉన్నా.. లేకున్నా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల వద్దకు వెళ్లి రుణాల కోసం ప్రయత్నించకండి. దానివల్ల రుణదాతలు మీ రుణ చరిత్రను పరిశీలిస్తూ ఉంటారు. పదేపదే ఈ పని జరిగితే అది మీకే నష్టం.

### పొరపాట్లను సరిచేయాలి

క్రెడిట్ స్కోర్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలి. అప్పుడప్పుడు మనం తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పటికీ ఆ సమాచారం క్రెడిట్ బ్యూరోకు ఉండదు. దానివల్ల మన క్రెడిట్ స్కోర్ పెరగకుండా ఉంటుంది. అలాంటప్పుడు రుణదాత (బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ)లను సంప్రదిస్తే ఫలితం ఉంటుంది. ఇక ఇప్పుడు ఆన్‌లైన్‌లో చాలా ఏజెన్సీలు ఉచితంగానే మనకు క్రెడిట్ స్కోర్‌ను తెలియజేస్తున్నాయి. కనుక తరచూ మన స్కోర్‌ను చెక్ చేసుకోవడం ఉత్తమం.

### గ్యారంటీలకు దూరంగా..

గ్యారంటీలకు దూరంగా ఉండాలి. మనలో చాలామంది స్నేహితులనో, బంధువులనో, తెలిసినవారు లేదా ఇరుగుపొరుగువారంటూ వారి రుణాలకు పూచికత్తు సంతకాలు చేస్తూ ఉంటాం. కానీ ఇదంత శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు, బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. ఒకవేళ వారు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే ఆ రుణ భారం మీ మీద పడుతుంది. ఆ రిస్కు పెరిగితే ఆటోమేటిగ్గా మీ క్రెడిట్ స్కోర్ సైతం క్షీణిస్తూ పోతుందన్న విషయం మరువద్దు. అందుకే తప్పని పరిస్థితుల్లో తప్ప వీలైనంత వరకు గ్యారంటీలకు దూరంగా ఉండాలి.

### సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు వ్యక్తుల క్రెడిట్ స్కోర్‌ను పెంచడంలో దోహదపడుతాయి. సాధారణ క్రెడిట్ కార్డుల మాదిరి కాకుండా ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు మీరు చేసే డిపాజిట్ల ఆధారంగా లభిస్తాయి. పరిమిత రుణ చరిత్ర ఉన్నవారు, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారు వీటిని తీసుకొని మెరుగైన స్కోర్‌ను సాధించవచ్చు. మీరెంత నగదు డిపాజిట్ చేస్తే.. దానికి సమాన స్థాయిలోనే సదరు క్రెడిట్ కార్డు రుణ సదుపాయ పరిమితి ఉంటుంది. సకాలంలో కార్డు బిల్లులను చెల్లిస్తూపోతే స్కోర్ క్రమేణా పెరుగుతూపోతుంది.




# పిల్లల విద్య కోసం.. ఇలా పొదుపు చేసేద్దాం



పిల్లల విద్య కోసం ప్రణాళిక అనేది తల్లిదండ్రులకున్న అత్యంత కీలక ఆర్థికాంశం. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే వారి ఉన్నత విద్య ఖర్చుల కోసం పొదుపు చేయడం ఎంతో తెలివైన పని. అయితే అందుకున్న మార్గాలను పరిశీలిస్తే..

### ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు

పిల్లల ఉన్నత విద్య వంటి దీర్ఘకాల లక్ష్యాల కోసం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు సరైన నిర్ణయమనే చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టవచ్చు.

### హైబ్రిడ్ ఫండ్స్

హైబ్రిడ్ ఫండ్స్.. అటు ఈక్విటీల్లో, ఇటు డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. వీటిలో రిస్క్, రిటర్న్ అనేవి సమతూకంగా ఉంటాయి.

### విద్యా పథకాలు

వివిధ మ్యూచువల్ ఫండ్స్ పిల్లల విద్య కోసం రకరకాల పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. ఇవి ఈక్విటీలు, రుణ లేదా బంగారాల్లో పెట్టుబడులు పెడుతాయి.

### ఫిక్స్‌డ్ డిపాజిట్లు

తక్కువ రాబడులను అందించినా.. సురక్షిత పెట్టుబడులుగా వీటిని చెప్పుకోవచ్చు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చితే వీటిలో రిస్క్ ఉండదు. కచ్చితమైన రాబడులుంటాయి.

### విద్యా రుణాలు

ట్యూషన్ ఫీజులు, రోజువారీ జీవన ఖర్చులు, ఇతరత్రా వ్యయాలను ఈ విద్యా రుణాలతో అధిగమించవచ్చు. పిల్లల విద్య పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించేలా మారటోరియం పీరియడ్‌కు వీలుంటుంది. అంతేగాక పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80ఈ ద్వారా రుణగ్రహీతలు పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

### బీమా ప్లాన్లు

చైల్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు.. అటు పెట్టుబడి, ఇటు బీమా సదుపాయంతో ఉంటాయి. ఒకవేళ పాలసీదారు దురదృష్టవశాత్తు చనిపోతే ఒకేసారి పెద్దమొత్తంలో కుటుంబీకులకు ధన సాయం లభిస్తుంది.

# ఒడిదొడుకుల్లోనే పయనం ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలివే

దేశీయ స్టాక్ మార్కెట్లలో తీవ్ర స్థాయిలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గడిచిన నెల 15 రోజులుగా సూచీలు పడుతూలేస్తూనే పయనిస్తున్నాయి. దేశ, విదేశీ ప్రతికూలతల నడుమ మదుపరులు పెట్టుబడుల విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే అమ్మకాలు.. లేదంటే కొనుగోళ్లకు పెద్దపీట వేస్తూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత వారం సూచీలు పెద్ద ఎత్తున లాభాలను అందుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,536.80 పాయింట్లు లేదా 1.98 శాతం ఎగిసి 79,117.11 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 374.55 పాయింట్లు లేదా 1.59 శాతం ఎగబాకి 23,907.25 దగ్గర ముగిసింది. ఆ మునుపటి వారం ఇంతకన్నా ఎక్కువ నష్టాలపాలైన సంగతి విదితమే. ఇక ఈ వారం విషయానికొస్తే.. మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు చాలానే ఉన్నాయి. తీవ్రరూపం దాల్చుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికాలో అదానీపై కేసు, క్యూ2 జీడీపీ గణాంకాలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా చెప్పుకోవచ్చు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. దీంతో ఆటుపోట్లకు ఆస్కారం ఎక్కువగానే ఉన్నది. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తారా?

ఒక కంపెనీ షేర్లను దాని ఈక్విటీలో పాల్గొని మదుపరులు కొనుగోలు చేయవచ్చు. లిస్టెడ్ కంపెనీలైతే వాటి షేర్లు స్టాక్







ఎక్స్ఛేంజీల్లో నమోదై ఉంటాయి. దీంతో ఎక్స్ఛేంజీల ద్వారా వాటిని కొనవచ్చు. ఇందుకు డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో కూడిన డీమ్యాట్ అకౌంట్, బ్యాంక్ అకౌంట్‌లు అవసరం. అలాగే షేర్ల క్రయవిక్రయాల కోసం బ్రోకర్‌తో ఓ ట్రేడింగ్ అకౌంట్‌ను తెరవడం కూడా ముఖ్యమే.

### ఈటీఎఫ్‌ల ద్వారా..

ఏదో ఒక షేర్‌లో పెట్టుబడులు పెట్టడానికి బదులుగా ఎక్స్ఛేంజ్‌పై నమోదైన ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఇండెక్స్ ఫండ్స్ (ఈటీఎఫ్)ను కొనడం ద్వారా మొత్తం ఇండెక్స్‌లోనే పాలుపంచుకోవచ్చు. అలాగే ఈటీఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్.. పెట్టుబడి వైవిధ్యాన్ని కూడా చూపిస్తుంది.

### ఈక్విటీ ఎంఎఫ్‌లు

ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) స్కీముల ద్వారా కూడా ఈక్విటీల్లో మదుపు చేయవచ్చు. ఈ పథకాలు తమ దగ్గరున్న నిధుల్లో 65 శాతం లేదా అంతకన్నా ఎక్కువ మొత్తాలను ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీల్లో పెట్టుబడిగా పెడుతాయి. ఎంఎఫ్ వెబ్‌సైట్ల నుంచి ఆన్‌లైన్‌లో లేదా డిస్ట్రిబ్యూటర్ ఆధారిత ఎంఎఫ్ లావాదేవీ పోర్టల్‌ల ద్వారా పెట్టుబడులకు వీలుంటుంది. సిప్ ద్వారా కూడా పెట్టుబడులకు దిగవచ్చు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com